# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ మంగళవారం, 05 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 07 పేజీలు 08 వెల : 6/-




## బీఆర్ఎస్‌కు గువ్వల గుడ్‌బై

### పార్టీ సభ్యత్వానికి మాజీ ఎమ్మెల్యే బాలరాజు రాజీనామా.. కేసీఆర్‌కు లేఖ

### 9న బీజేపీలో చేరేందుకు ఏర్పాట్లు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు జరుగుతున్న వేళ ప్రతిపక్ష బీఆర్ఎసకు ఎదురు దెబ్బ తగిలింది. గులాబీ పార్టీలో కీలకంగా వ్యవహరించిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు గువ్వల బాలరాజు ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను పార్టీ అధినేత కేసీఆర్‌కు పంపించారు. శనివారమే బాలరాజు తన రాజీనామా లేఖను పంపించినట్లు, అయితే ఆయనను బుజ్జగించేందుకు బీఆర్ఎస్ అదిష్ఠానం ప్రయత్నించినట్లు తెలిసింది. కానీ, బాలరాజు మాత్రం తన రాజీనామా విషయంలో పునరాలోచన లేదని చెప్పినట్లు సమాచారం. కాగా, బాలరాజు బీజేపీలో చేరనున్నట్లు, ఈ నెల 9న కాషాయ కండువా కప్పుకొనేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఆయనను 'ఆంధ్రజ్యోతి' ఫోన్‌లో సంప్రదించగా.. రాజీనామాను ధ్రువీకరించడంతోపాటు అంబేద్కరిజం, జాతీయవాద భావజాలం ఉన్న పార్టీలో చేరతానని అన్నారు. 2006లో బీఆర్ఎసలో చేరిన గువ్వల 2014, 2018 ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున అచ్చంపేట నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రభుత్వ విప్‌గా కూడా పనిచేశారు. అయితే 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోయాక నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్‌ను ఆశించారు. కానీ, తనను కాదని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఎంపీ టికెట్ ఇవ్వడంపై బాలరాజు కొంతకాలంగా తన సన్నిహితుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్.. బీజేపీతో పొత్తు పెట్టుకోవడమో, విలీనం కావడమో జరుగుతుందనుందని వార్తలు వస్తున్నాయని, అదే జరిగితే తన స్థానం గల్లంతవుతుందని బాలరాజు భావించినట్లు సమాచారం. అందుకే తానే ముందుగా బీజేపీలో చేరితే ఆ సమస్య ఉండదనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై బీఆర్ఎస్ కార్యకర్త ఒకరితో బాలరాజు జరిపిన ఫోన్ సంభాషణకు సంబంధించిన ఆడియో లీకైంది. కాగా, బీఆర్ఎసకు గువ్వల రాజీనామా చేయడంతో ఆయన ప్రధాన అనుచరుడు పదర మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాంబాబుతోపాటు మరికొందరు నాయకులు కాంగ్రెసలో చేరారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు.

# అసెంబ్లీకి కాళేశ్వరం నివేదిక

- అధికారుల కమిటీ 60 పేజీల సారాంశంపై మంత్రివర్గం భేటీలో 3 గంటల పాటు చర్చ
- పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌లోని అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించిన మంత్రి ఉత్తమ్
- గత ప్రభుత్వం చేసిన అవినీతి, జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు చేపట్టాలో చర్చించిన సిఎం, మంత్రులు
- అసెంబ్లీ, మండలిలో చర్చించి కేసును సిఐడికి బదిలీ చేయాలని నిర్ణయించిన కేబినెట్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఘోష్ సమర్పించిన నివేదికపై అధికారుల కమిటీ తయారు చేసిన సారాంశాన్ని ప్రవేశపెట్టి చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. త్వరలో అసెంబ్లీని సమావేశపరిచి పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రవేశపెట్టనున్నట్టు సీఎం తెలిపారు. ఆ సమావేశాల్లో చర్చించి అందరి అభిప్రాయాలను, సూచనలను స్వీకరించిన తర్వాతే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరూ నివేదికపై తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని స్పష్టం చేశారు. పీసీ ఘోష్ కమిషన్ స్వతంత్ర న్యాయ కమిషన్ అని గుర్తుచేశారు. భవిష్యత్తులోనూ రాజకీయ కక్షపూరిత చర్యలు తీసుకోబోమని తెలిపారు. 2007-08లో నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించారని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక దాన్ని మేడిగడ్డ, సుందిళ్ల వద్దకు మార్చారని తెలిపారు. ఆయన పాలనలోనే మేడిగడ్డ కుంగిపోయిందనీ, అన్నారం-సుందిళ్లకు పగుళ్లు వచ్చాయని అన్నారు. దీనిపై వేసిన కమిషన్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లతో సహా ఐఏఎస్ అధికారులతో పాటు అందరి నుంచి సమాచారం సేకరించిందని తెలిపారు. ఊరు, పేరు, అంచనాలను మార్చి అవినీతికి పాల్పడి, అక్రమాలకు పునాదులు వేసిన ప్రాజెక్టు కూలిపోయిందని విమర్శించారు.

#### ఈటల చెప్పింది అవాస్తవం.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మాజీ మంత్రి ఈటల రాజేందర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సమిష్టి నిర్ణయమంటూ చెప్పినదాంట్లో వాస్తవం లేదని కమిషన్ తన నివేదికలో పేర్కొన్నట్టు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆ ప్రాజెక్టు ప్రణాళిక, నిర్వహణ, అవకతవకలకు, పూర్తి చర్యలకు అప్పటి సీఎం కేసీఆర్‌దే పూర్తి బాధ్యత అని తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేకపోవడం వల్లే మేడిగడ్డకు మార్చామని కేసీఆర్ చెప్పిన దాంట్లో నిజాయితీ లేదని కూడా కమిషన్ వ్యాఖ్యానించిందని భట్టి తెలిపారు.

#### అది కేసీఆర్ వ్యక్తిగత నిర్ణయం.. మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ మాజీ సీఎం కేసీఆరే వ్యక్తిగతంగా బాధ్యులని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అధ్యయన కమిటీ సమర్పించిన సారాంశంపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అధిక వడ్డీలతో రూ.84 వేల కోట్ల అప్పులు తెచ్చి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ హయాంలోనే కూలిపోయిందని చెప్పారు. పీసీ ఘోష్ కమిషన్ 660 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తే, దానిని అధికారుల కమిటీ 25 పేజీలతో సంక్షిప్తం చేసిందని తెలిపారు. 2016లో మేడిగడ్డ వద్ద నిర్మాణానికి ఒప్పందం కుదిరిందని, 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారనీ, 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందనీ, ఆ కుంగుబాటుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) తనిఖీ చేసిందని తెలిపారు. ఈ తనిఖీలో మేడిగడ్డ నిర్మాణంలో ప్లానింగ్, డిజైన్‌లో లోపాలను గుర్తించిందని చెప్పారు. సుందిళ్లలోనూ ఇదే రకమైన సమస్యలున్నాయని తెలిపినట్టు వివరించారు. నీటి నిల్వకు అవకాశం లేని బ్యారేజీల్లో తమ ప్రచారం కోసం నిల్వ చేశారని ఆయన విమర్శించారు. తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయితీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వ్యాఖ్యానించిందని చెప్పారు. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి చెప్పారని గుర్తుచేశారు. 70 శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్టు కేంద్రం లేఖ రాస్తే, దాన్ని కాదని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నీటి లభ్యత లేదని తిరిగి లేఖ రాసిందని విమర్శించారు. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని కమిషన్ అభిప్రాయపడిందన్నారు. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ కూడా మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దంటూ చేసిన సూచనలను కూడా పట్టించుకోలేదని తెలిపారు. ఆ కమిటీ ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించిందని పేర్కొన్నారు. "ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీలో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను సవరించారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. ఆ ప్రాజెక్టు నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు. ఇంతపెద్ద ప్రాజెక్టుకు మంత్రివర్గ ఆమోదం అవసరం, తప్పనిసరి కూడా. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోలు 230, 231, నిర్మాణ అనుమతులు చట్ట వ్యతిరేకం. కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడని ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది పాలనా విధానాలు అనుసరించకుండా హరీశ్‌రావు ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక జవాబుదారీ తనాన్ని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పాటించలేదని ఉత్తమ్ వివరించారు. "కాళేశ్వరంలో ఆర్థిక అవకతవకలు,

మిగతా 2లో..

# రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం

- ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్
- ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్ష.. కోర్టు ఆదేశాలతో విరమణ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీసీలకు విద్య, ఉద్యోగాలతో పాటు చట్ట సభల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 72 గంటల నిరాహార దీక్షను ఆమె చేపట్టారు. అంతకు ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం కవిత మాట్లాడుతూ తెలంగాణలో బీసీలకు అన్ని రంగాల్లో న్యాయబద్ధంగా వాటా కావాలని చేస్తున్న పోరాటం చరిత్రలో నిలిచిపోనుందని అన్నారు. "కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయాలి. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకున్న రేవంత్ సర్కార్ బీజేపీ మీద నెపం పెట్టి తప్పించుకోవాలని చూస్తోంది. బీసీ బిల్లుపై కాషాయ నేతలు లేవనెత్తిన అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. వారిని మినహాయించి బీసీలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించాలి" అని కవిత డిమాండ్ చేశారు. ముస్లింల రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో ప్రత్యేక బిల్లు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశం తేలకుండా లోకల్‌బాడీ ఎన్నికలకు వెళ్తే.. ఎలా ఆపాలో తమకు తెలుసని ఆమె హెచ్చరించారు. నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన ఆర్. కృష్ణయ్యకు ఈ సందర్భంగా కవిత కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి పెద్దఎత్తున జాగృతి శ్రేణులు, కవిత అభిమానులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ కవిత దీక్ష విరమించారు. నిరాహార దీక్ష చేసేందుకు సాయంత్రం 5 గంటల వరకే అనుమతి ఉండగా, ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీంతో ధర్నా చౌక్ వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇదే సమయంలో భారీ వర్షం కురవడం, హైకోర్టు ఆదేశాలతో కవిత దీక్షను విరమించారు.



#### దీక్షకు హర్యానా ఎమ్మెల్యే మద్దతు

నిరాహార దీక్షకు సంఘీభావంగా మాజీ ఉప ప్రధాని దేవీలాల్ మునిమనువడు, హర్యానా ఎమ్మెల్యే అర్జున్ సింగ్ చౌతాలా హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిత చేస్తున్న పోరాటాన్ని కొనియాడారు. న్యాయమైన డిమాండ్ కోసం ఆమె పోరాటంలో భాగస్వాములవుతామని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమిషన్ కాంగ్రెస్ కమిషన్ అని కవిత విమర్శించారు. ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో కేసీఆర్ పేరును 36 సార్లు ప్రస్తావించినంత మాత్రాన ఆయన తప్పు చేసినట్టు కాదన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కమిషన్ నివేదిక పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులో అత్యధిక టెండర్లు దక్కించుకున్న మేఘా కృష్ణారెడ్డిని ఎందుకు విచారించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

# వరదల్లో నగరం.. ట్రాఫిక్‌లో జనం




గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో సోమవారం సాయంత్రం సుమారు రెండున్నర గంటల పాటు కుండపోత వర్షంకురిసింది. సా.3.30 గం.ల సమయంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా వర్షం దంచికొట్టంది. పలు ప్రాంతాల రోడ్లలో మోకాల వరకు వరదనీ రు నిలిచింది. పలు కాలనీలు, బస్తీల ఇండ్లలోకి వరదనీరు వచ్చి చేరింది. కొద్ది రోజులుగా నగరంలో పొడి వాతావరణం నెలకొన్నా, సోమవా రం ఒక్కసారిగా ఆకాశమంతా మేఘావృతమై చీకటిని తలపింపజేసింది. అనంతరం సుమారు రెండున్నర గంటలపాటు భారీగా వర్షం కురవటంతో నగరంలోని పలు ప్రాంతాలన్నీ వరదల తో అతకుతలం అయ్యాయి. ఫతేనగర్ పరిధిలో ని దీన్‌దయాళ్‌నగర్ పూర్తిగా చెరువుగా మారి అక్కడి ఇండ్లలోకి నీరుచేరింది. దీంతో స్థానికులు బిక్కుబిక్కుమంటూ ఇండ్లపైకి చేరుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లోకి వరదనీరు చేరడంతో స్థానికులు ఆందోళనకు లోనయ్యారు. కేవలం రెండున్నర గంటల్లో 12 సెం.మీ.ల వర్షపాతం నమోదుకావడం గమనార్హం. అత్యధికంగా బంజారాహిల్స్ ప్రాంతంలో 11.23 సెం.మీ.లు వర్షంపాతం నమోదైంది. నగరంలోని లక్డీకాపూల్, బంజారాహిల్స్, జూబ్లీ హిల్స్, సికిందరాబాద్, చార్మినార్, బషీర్ బాగ్, నాంపల్లి, ఆర్టీసి క్రాస్ రోడ్డు, బేగంపేట, మెహిదీపట్నం, టోలీచౌకీ, దిల్ సుఖ్ నగర్, మలక్ పేట, పాతబస్తీ, చార్మినార్, రాజేంద్రనగర్, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో సుమారు రెండున్నర గంటల పాటు కుండపోతం వర్షం కురిసింది.

ఎక్కడికక్కడే వాహనాలు.. : నగర రోడ్లపై భారీగా వరదనీరు చేరడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. నిత్యం రద్దీగా ఉండే జంక్షన్లన్నీ వరద నీటితో చిన్నపాటి చెరువులను తలపించాయి.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 05-08-2025


## చిన్నారులకు ఆశీర్వచనాలు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నాగులవంచ గ్రామానికి చెందిన కందిమల్ల వెంకటి కూతుర్ల ఓణీల ఫంక్షన్స్ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు ఆశీర్వచనాలు అందజేసినారు .కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య ,మండల బిజెపి అధ్యక్షులు కొండా గోపి,గ్రామ పెద్దలు బైరు శ్రీరాములు,అనగానిరామారావు,మండిపూడి మదన్ ,బైరు వెంకటేశ్వర్లు, నర్సింగుల బిచ్చం,కన్నేటి శ్రీను, తన్నీరు రామయ్య, కందిమల్ల పుల్లయ్య, కందిమల్ల బుచ్చి బాబు, కందిమల్ల సైదులు,అనగాని మంగయ్య, అనగాని ఎల్లయ్య , కందిమల్ల రామారావు, నల్లమోతు ప్రభాకర్, కందిమల్ల నారాయణ, కాసాని బాల కుమార్ , బైరు అప్పారావు కందిమల్ల రవి తదితరులు ఉన్నారు.

## గాంధారిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపి నేతల విమర్శలు, కరపత్రాల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు, గాంధారి మండల కేంద్రంలో 'బూత్ సంపర్క్ అభియాన్' అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం కరపత్రాలు మరియు స్టిక్కర్లను బీజేపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ 'మార్పు' పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. 'ఆరు గ్యారెంటీలు' అని చెప్పి, ప్రజలను '420 మోసాలతో' గద్దెనెక్కిందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా అమలు చేయని అసమర్థ ప్రభుత్వమని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని ప్రజలకు బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మధుసూదన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ జువ్వాడి శ్రీకాంత్, జిల్లా సీనియర్ నాయకులు కిష్టయ్య, మండల ఉపాధ్యక్షుడు హుస్సేన్, ప్రధాన కార్యదర్శి రాంసింగ్, బాబు, రామారావు, శ్రీనివాస్ సాగర్, శివయ్య, సుధాకర్ వంటి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 143 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 143 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్పందించిన అధికారులు సీసీ రోడ్డు పనుల ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
నేరల్ తాండలో సిసి రోడ్డు లేక ప్రజల అవస్థలు
పట్టించుకోని అధికారులు
టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి
MONDAY Page 2 28 Jul 2025
https://epaper.timesofvartha.com/clip/42852

గాంధారి మండలంలోని నేరల్ తాండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల పక్కన నివాసం ఉంటున్న కాలనీ వాసుల ఇబ్బందులపై "టైమ్స్ ఆఫ్ వార్త" కథనం ప్రచురించింది. దీనిపై అధికారులు వెంటనే స్పందించి, రోడ్డు మరమ్మత్తుల పనులను ప్రారంభించారు .స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్, గ్రామ యూత్ అధ్యక్షుడు బస్సీ బంతియా, సక్రాం నాయక్, దర్బార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమన్వయంతో డీ-వార్మింగ్ డేను విజయవంతం చేయాలి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





నులిపురుగుల నివారణ మాత్రను 0 %-% 19 వయస్సు కలిగిన ప్రతీ ఒక్కరికి అందించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డీ - వార్మింగ్ డే కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులు, మదరసాలు, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలు, బడిబయట ఉన్న పిల్లలందరికీ నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రను అందించాలని తెలిపారు. ప్రతీ పాఠశాలలో, కళాశాలల్లో ఒక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. భోజనం తిన్న తరువాత ఈ మాత్రను పిల్లలకు వేయాలని తెలిపారు. పిల్లలలో రక్త హీనత, బరువు తగ్గుదల, తదితర వ్యాధుల నుంచి కాపాడడానికి అల్బెండజోల్ మాత్ర దోహద పడుతుందని అన్నారు. ఈ మాత్ర వేసుకోవడం ద్వారా ఎనీ మియా, ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. డీ - వార్మింగ్ డే కార్యక్రమం గురించి జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టి ప్రజలలో అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలలలో మైకుల ద్వారా, మున్సిపల్ పట్టణాలలో చెత్త సేకరణ వాహనాలలో అనౌన్స్ మెంట్ ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. ఈ నెల 9, 11వ తేదీలలో రెండు రోజుల పాటు తప్పనిసరిగా ప్రచార కార్యక్రమాలు నిర్వ హించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల నోటీసు బోర్డులు, బ్లాక్ బోర్డులపై డీ - వార్మింగ్ డే కార్యక్రమం గురించి రాయించాలన్నారు. ఆహార పదార్థాలు తినే ముందు పిల్లలు చక్కగా చేతులు శుభ్రం చేసుకునేలా పాఠశాలల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. బాలల సంరక్షణ కేంద్రాలు, రెస్క్యూ హోంలు, అనాధ బాలల ఆశ్రమాలలో కూడా విధిగా డీ - వార్మింగ్ కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. విద్య, వైద్యరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖలతో పాటు మెప్మా, ఐకేపి, మున్సిపల్ సిబ్బంది, ఐ.ఎం.ఏ ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం సంబంధిత శాఖల అధికారులు అందరూ భాగస్వాములై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఆయా సంస్థల వారీగా మండల స్థాయిలో కూడా సన్నాహక సమావేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 11న అన్ని చోట్ల అల్బెండజోల్ మాత్రలు ప్రతి విద్యార్థికి వేశారా లేదా అన్నది పక్కాగా నిర్ధారిస్తూ ఒకవేళ ఎవరైనా తప్పిపోతే అలాంటి వారిని సైతం గుర్తించి మలివిడతగా ఈ నెల 18న నులి పురుగు నివారణ మాత్ర వేయించాలన్నారు. ఇదివరకు డీ - వార్మింగ్ డే కార్యక్రమం అమలు కాని విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు.

### నులిపురుగుల నివారణ దినోత్సవానికి ఏర్పాట్లు.. డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ

డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ.., ఈ నెల 11న నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4,05,443 మంది ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారికి మాత్రలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మాత్ర వేసుకున్న తదుపరి ఎవరికైనా వాంతులు అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అత్యవసరమైతే సమీప ఆసుపత్రి, పీ.హెచ్.సికి తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే అన్ని ప్రాంతాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, నోడల్ అధికారులను గుర్తించామని అన్నారు. గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీపీఓ శ్రీనివాస్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్, డీడబ్ల్యుఓ రసూల్ బీ తదితరులు పాల్గొన్నారు.

## నాగ్లూర్‌లో నెల రోజులుగా తాగునీటి కష్టాలు

### పట్టించుకోని అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి





గాంధారి మండలంలోని నాగ్లూర్ గ్రామంలో తాగునీటి కష్టాలు నెల రోజులుగా కొనసా గుతున్నాయి. గత నెల రోజులుగా గ్రామంలోని ప్రధాన బోరు మోటార్ కాలిపోయి నప్పటికీ, దాన్ని బాగు చేయించడానికి ఎవరూ ముందుకు రావడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనితో గ్రామంలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర వుతున్నాయి .గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, గతంలో బోరు మోటార్‌ను రిపేరు చేయించినప్పుడు, వైండింగ్ కోసం నాణ్యతలేని వైరును ఉపయోగించడం వల్ల మోటార్ త్వరగా కాలిపోతోందని చెప్పారు. దీనివల్ల ఎక్కువకాలం పనిచేయడం లేదని, మరమత్తుల కోసం తరచూ ఖర్చు చేయాల్సి వస్తోందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీలో నిధులు లేకపోవడంతో మోటారు రిపేరుకు ఎవరూ చొరవ చూపడం లేదని వారు వాపోయారు. తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తాము వేసవిలో కూడా ఇలాంటి కష్టాలు పడలేదని గ్రామ ప్రజలు చెబుతున్నారు. కొంతమంది నాయకులు బోర్లు వేయించినట్లు చెప్పుకుంటూ, విఫలమైన బోరు మోటార్ల వద్ద ఫోటోలకు ఫోజులిస్తూ, తాము చేసిన అభివృద్ధి ఇదేనని చెప్పుకుంటున్నారని, కానీ, గ్రామంలో తాగునీటికి ప్రధాన ఆధారమైన ఈ బోరు మోటారును మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, బోరు మోటారును రిపేరు చేయించి, గ్రామంలో తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# రెంజల్ మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు...





- అభివృద్ధి పనులు, భూభారతి దరఖాస్తులపై అధికారులతో సమీక్ష
- పీ.హెచ్.సీ,పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాలు, ఎరువుల గోడౌన్ తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

రెంజల్ మండలంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వీరన్నగుట్ట లోని జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ లను కలెక్టర్ సందర్శించారు.పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. యూడైస్ లో అందరు విద్యార్థుల నమోదు పూర్తయ్యిందా అని ఆరా తీశారు. కిచెన్, టాయిలెట్స్, తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్, పాఠశాల ఆవరణలో నిరుపయోగంగా ఉన్న గదులను తొలగింపజేయాలని ఆదేశించారు. కిచెన్, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని హెచ్.ఎం లను ఆదేశించారు. బాలుర కోసం టాయిలెట్స్, ఇతర అవసరమైన మౌలిక సదుపాయాల కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రతిపాదనలు పంపాలని సూచించారు.అనంతరం కలెక్టర్ రెంజల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలను, అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. పీ.హెచ్.సీలో మెడికల్ ఆఫీసర్లు అందుబాటులో లేకపోవడంతో వారి గురించి అడిగి తెలుసుకున్నారు. అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, సిబ్బంది హాజరును పరిశీలించారు. విధులలో లేని వారికి అటెండెన్స్ రిజిస్టర్ లో కలెక్టర్ స్వయంగా ఆబ్సెంట్ వేసి, డీఎంహెచ్ఓ కు గైర్హాజరు అయిన డాక్టర్లు, సిబ్బంది వివరాలు పంపించారు. రెంజల్ అంగన్వాడీ కేంద్రంలో కూడా టీచర్ లేకపోవడాన్ని గుర్తించిన కలెక్టర్, తగు చర్యలు తీసుకోవాలని సీడీపీఓను ఫోన్ ద్వారా ఆదేశించారు. సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసి ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎరువుల వివరాలతో కూడిన స్టాక్ బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని అన్నారు.అక్కడి నుండి ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీడీఓ,ఎంపీఓ, పంచాయతీరాజ్ ఏఈ లతో సమీక్షించారు. ఎన్ని పనులు మంజూరయ్యాయి, వాటిలో ఎన్ని ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెండర్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేసి, అన్ని పనులు గ్రౌండింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పనులను పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. మండల, గ్రామ ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా అభివృద్ధి పనులను పరిశీలిస్తూ, వాటి ప్రగతిపై క్రమం తప్పకుండా సమీక్ష జరపాలని కలెక్టర్ ఆదేశించారు.పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, ఆర్ అండ్ బీ తదితర ఇంజనీరింగ్ విభాగాల ఏ.ఈల క్షేత్రస్థాయి సందర్శనలకు సంబంధించి ఎంపీడీఓ కార్యాలయంలో మూవ్ మెంట్ రిజిస్టర్ నిర్వహించాలని, జిల్లాలోని అన్ని మండలాల్లో దీనిని విధిగా అమలుపర్చాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఎంపీఓ ను ఆదేశించారు. ప్రతీ రోజు క్రమం తప్పకుండా శానిటేషన్ సిబ్బంది ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి నివాస ప్రాంతంలో ఫాగింగ్, స్ప్రే జరిపించాలని సూచించారు. అనంతరం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసు కున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరిం చేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులున్నారు.

## అసెంబ్లీకి కాళేశ్వరం నివేదిక

(మొదటి పేజీ తరువాయి)..

నిబంధనల ఉల్లంఘన జరిగింది. ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థతో కుమ్మక్కయ్యారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైంది. బ్యారేజీలు దెబ్బతినడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణం. నిర్మాణ స్థలం మార్పు, అంచనాల సవరింపులో అవకతవకలున్నాయి. డిజైన్‌లో లోపాలు, నాణ్యత తనిఖీలు లేకపోవడంతో నష్టం జరిగింది. ప్రజాధనం దుర్వినియోగానికి బోర్డు సభ్యులు కూడా బాధ్యులు. కాళేశ్వరం బోర్డులోని అధికారులపై క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద చర్యలు తీసుకోవాలి. మేడిగడ్డ నిర్మాణంపై ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు ఇవ్వొద్దు. బ్యారేజీ ఏడో బ్లాక్‌ను ఆ సంస్థ పునరుద్ధరించాలి. ఇతర ఆనకట్టల్లో లోపాల సవరణ కూడా చేయాల్సిందే. ఈ వ్యయాన్ని ఎల్ అండ్ టీనే భరించాలి" అని కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసినట్టు ఉత్తమ్ తెలిపారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ

### పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి రంగారావు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో జిహెచ్ఎంసి ద్వారా మంజూరైన 1 కోటి 49 లక్షల రూపాయల పలు అభివృద్ధి పనులకు స్థానిక శాసన సభ్యులు అరికెపూడి గాంధీ తో కలసి శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు..

### అభివృద్ధి పనుల వివరాలు...

వివేకానంద నగర్ కాలనీలో సిమెంటు రోడ్లు 46 లక్షల 20 వేల రూపాయలు, వివేకానంద నగర్ కాలనీలోని వినాయక పార్కు నందు ఓపెన్ జిమ్ 19 :00 లక్షల రూపాయలు కమల ప్రసన్న నగర్ కాలనీ ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ లలో త్రీ టెంపుల్స్ నందు సిమెంటు రోడ్డు 44 లక్ష 80 వేల రూపాయలు, పైప్ లైన్ రోడ్ హెచ్పి పెట్రోల్ బంక్ నుండి ఆల్విన్ కాలనీ రోడ్లో బీటి రోడ్ మరమత్తు పనులకు 20:00 లక్షల రూపాయలు,ఏ ఎస్ రాజు నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు ఓపెన్ జిమ్ కు 19 లక్షల రూపాయలు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పనులను వీలైనంత త్వరగా నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాటిని అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు."ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టి ముక్కుల పెద్ద భాస్కర్ రావు,ఎర్రబెల్లి సతీష్ రావు, వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు వద్దేపల్లి రాజేశ్వరరావు సొసైటీ మెంబర్లు ,ఎస్ రాజు నగర్ అధ్యక్షులు నర్సింహా రావు , సొసైటీమెంబర్లు,కమలప్రస్సన్ననగర్ అధ్యక్షులు శేఖర్ ,సొసైటీ మెంబర్స్ , అల్విన్ కాలనీ ఫేస్ వన్ వెంకటేశగౌడ్, సొసైటీ మెంబర్స్ తదితరులు పాలుగొన్నారు...

## వాసవి విద్యా ట్రస్ట్ ద్వారా 37 మంది విద్యార్థులకు రూ. 8.5 లక్షల స్కాలర్షిప్ పంపిణీ...

### విద్యా రంగ అభివృద్ధికి, విద్యార్థులను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ట్రస్ట్ కట్టుబడి ఉంది..ట్రస్ట్ వ్యవస్థాపకుడు డుబ్బా అనిల్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

వాసవి విద్యా ట్రస్ట్ ప్రతియేటా చేపడుతున్న విద్యా ప్రోత్సాహ కార్యక్రమం కింద ఈ ఏడాది 37 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం రూ. 8.5 లక్షల స్కాలర్షిప్‌లను ఆదివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక ట్రస్టీ డుబ్బా అనిల్, చైర్మన్ కోతమాను మురళీధర్, అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం, ఖజాంచి మాచికాంతి వెంకట్రమణ, పాల్గొని చెక్కులను విద్యార్థులకు అందజేశారు.విద్యా రంగ అభివృద్ధికి, విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ట్రస్ట్ కట్టుబడి ఉందని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు...

## కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

### బీఆర్ఎస్ నేతలంతా నిజామాబాద్ లోని పార్టీ జిల్లా ఆఫీస్ కు చేరుకోవాలి

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రజలకు నిజానిజాలు వివరించేందుకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీమంత్రి టీ. హరీష్ రావు మంగళవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు పై ఉన్న అపోహలను తొలగించ నున్నారని ఆయన పేర్కొన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ను తిలకించేందుకు నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎల్ ఈడీ స్క్రీన్ ను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్, షకీల్ లతో పాటు పార్టీ జిల్లా నేతలంతా పాల్గొంటారని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల బీఆర్ఎస్ నేతలు, మాజీ జడ్పీటీసీ, ఎంపీపీ సభ్యులు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ లు ఉదయం తొమ్మిదిన్నర గంటలలోపు నిజామాబాద్ లోని పార్టీ జిల్లా కార్యాలయానికి చేరుకోవాలని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఇస్మాయిల్ బీడీ కంపెనీపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఫిర్యాదు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజాంబాద్ నగరంలోని పులాంగులో గల ఇస్మాయిల్ బీడీ కంపెనీ యాజమాన్యంపై అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రావణి కుమారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ ఇస్మాయిల్ బీడీ కంపెనీ యాజమాన్యం ఎడపల్లి బ్రాంచ్ లో కార్మికుల పట్ల దర్శక ప్రవర్తిస్తున్నారని కార్మికులకు సరైన ఆకు, తంబాకు వేయకపోవడంతో పాటు కార్మికులు చేసిన బీడీలు సరిగ్గా లేవని, వాటిని పక్కన పెడుతూ కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతున్నారని, ఈ విషయమై కార్మికులు ప్రశ్నించగా బీడీ కంపెనీ నాయకుల పిఎఫ్ కార్డులను లాక్కొని వారికి కంపెనీ లోకి రానీయకుండా పని ఇవ్వకుండా చేయడంతో పాటు వారిని తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడటానికి నిరసిస్తూ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏసియల్ కు వినతిపత్రం అందజేశారు. యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకొని కార్మికులకు రక్షణ కల్పించాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చక్రపాణి, బీడీ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి భానుచందర్, మహేష్, సాబేర బేగం, అఫ్రీనా బేగం, ఫెరోస్అలీ, యాసీనా బేగం, లక్ష్మి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓబీసీ 10వ మహాసభ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

### రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట,ఆగస్టు04,టైమ్స్ఆఫ్ వార్త:



ఆగస్టు 7వ తేదీన గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ వాల్ పోస్టర్లను వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం గిర్నిబావి లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెండ్యాల రాజు మాట్లాడుతూ.జనాభాలో 56 శాతం ఉన్న బీసీ కులాలకు జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ.ఈ నెల 7వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న నేతృత్వంలో గోవా లో జరిగే అఖిల భారత ఓబీసీ 10వ సభలకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీసీ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్, కొత్తపల్లి శివ, బోనగిరి స్వామి ముదిరాజ్, కొలిపాక సుధాకర్, మద్దెల కొమురయ్య యాదవ్, ఆలేటి నాగ రాజు, నాగెల్లి విజయ్ కుమార్, గాజుల భరత్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## "క్రీడలతో మానసిక ఉల్లాసం - శారీరిక దారుఢ్యం"





### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

క్రీడల్లో ప్రాతినిధ్యం వహించడంతోపాటు నిరంతరం క్రీడల సాధన చేయడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దారుఢ్యం పొందవచ్చని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. నిజామాబాద్ జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన తెలంగాణ ట్రాన్స్కో అండ్ డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ హాకీ టోర్నమెంట్, బ్రిడ్జి ఛాంపియన్ షిప్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం బాగుంటుందన్నారు. ముందుగా క్రీడోత్సవాల ప్రారంభోత్సవానికి సూచికగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడం, నిత్యం వినియోగదారులతో పని ఒత్తిడికి లోనై ట్రాన్స్ఫార్మర్ ఫీజులు పోవడం, లైన్స్ సరి చేయడం, ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు విద్యుత్ పునరుద్ధరించడం, వివిధ పనుల్లో ప్రతినిత్యం నిమగ్నమైన విద్యుత్ శాఖ సిబ్బందికి ఇలాంటి క్రీడలతో మానసిక ఉల్లాసానికి ఇలాంటి క్రీడలు ఎంతో దోహదపడుతాయని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడలు ప్రోత్సహిస్తున్న చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ను అభినందించారు. ఇలాంటి క్రీడలు వల్ల ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని, దీంతో సౌభాతృత్వం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన స్థానిక ఎస్ ఈ ఆపరేషన్ రాపల్లి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల ట్రాన్స్కో డిస్కం హాకీ టోర్నమెంట్ కు విచ్చేసిన క్రీడాకారులకు స్వాగతం పలుకుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ మన ఐకమత్యాన్ని చాటాలని కోరారు. ఈ క్రీడలు రెండు రోజుల పాటు పోలీస్ పరిరక్షణలో జరగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఆపరేషన్ కామారెడ్డి శ్రావణ్ కుమార్, ఎస్ ఈ ఓఎంసీ పివి రావు, అడిషనల్ డిసిపి కే. రామచంద్రరావు, రాష్ట్ర స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్నాథ్, డీ ఈ లు ఏ. రమేష్, విక్రమ్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ఏడిఈ తోట రాజశేఖర్, ఏ ఏ ఓ గంగారం నాయక్, జే ఏ ఓ సురేష్ కుమార్, ఏ డి ఈ ఆర్ బాలేష్ కుమార్, శంకర్ నాయక్, స్పోర్ట్స్ సెక్రెటరీ ఏ. గోపి, పిఓ పోశెట్టి, స్పోర్ట్స్ కౌన్సిల్ ఉత్తం, వాగ్మారే దినేష్, మూర్తి, సునీత, సీనయ్య, వివిధ సంఘాల నాయకులు రాజేందర్, పి. గంగాధర్, చెన్నయ్య, ఐదు జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు. నిజామాబాద్ విద్యుత్ సౌదా, నల్గొండ, కరీంనగర్, వరంగల్ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కవిత నిరాహార దీక్షకు ఎడపల్లి టీఆర్ఎస్ నేతల మద్దతు...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షకు నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోమవారం నాడు హైదరాబాద్‌లోని దీక్షా స్థలానికి చేరుకున్న నాయకులు కవితకు తమ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్లను తగ్గించడం వల్ల ఆ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అన్యాయాన్ని అరికట్టేందుకు కవిత చేస్తున్న పోరాటానికి తాము పూర్తి మద్దతు ఇస్తున్నామని చెప్పారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్, షేక్ బాబా, నాగరాజు, ముత్తన్న,మోబిన్, కొండెంగల సాయన్న, కత్తులశంకర్, రవీందర్ గౌడ్, శేఖర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో గణేష్ కు 2 మెడల్స్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో భాగంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎలమంచిలి గణేష్ 2 ఈవెంట్లలో మెడల్స్ సాధించాడు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని జిమా[illegible]న గ్రౌండ్స్ లో ఆఫ్ సీజన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాకు చెందిన గణేష్ 50 ఏళ్లపై కేటగిరిలో ప్రాతినిధ్యం వహించాడు. ఈయన 400 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించగా 1500 మీటర్ల పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్ దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్ అందుకున్నాడు. ఆయనతోపాటు ఇదివరకు నిజామాబాద్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించిన ఆంజనేయులు సైతం ఉన్నారు.

## జాతీయ ఓబీసీ మహాసభలకు బయల్దేరిన జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు

### జెండా ఊపి ప్రారంభించిన చైర్మన్ లు తాహెర్ బిన్ హందాన్, అంతరెడ్డి రాజరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గోవాలో జరుగనున్న 10వ ఓబీసీ జాతీయ మహాసభలకు బీసీ సంక్షేమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరారు.జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు ప్రయాణిస్తున్న బస్సును ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ ఛైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.తెలంగాణ ప్రభుత్వం బీసీల మేలు కోరే ప్రభుత్వం అని తాహెర్ బిన్ అందాన్ అన్నారు. బీసీలు అన్ని రంగాల్లో రాణించాలంటే 42% రిజర్వేషన్లు రావాల్సిందేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్ ను కేంద్రం వెంటనే ఆమోదించాలని అన్నారు. బీసీలు సామాజిక ఇంజినీర్లు అని గ్రంథాలయ ఛైర్మన్ అన్నారు. బీసీలకు సముచిత అవకాశాలు వచ్చిన నాడు వారితో పాటు దేశం కూడ ఇంకా అభివృద్ధి చెందుతదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గంగారెడ్డి, నరాల సుధాకర్, ఆకుల ప్రసాద్, బుస్స ఆంజనేయులు, పోల్కం గంగాకిషన్, దర్శనం దేవేందర్, మాడవేడి వినోద్, శంకర్, శ్రీలత, బగ్గలి అజయ్, చంద్రకాంత్, నారాయణ రెడ్డి, కోడూరు స్వామి, బసవ సాయి, అన్నయ్య, విజయ్, జయ, రుక్మిణీ, మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

మంగళవారం,
05-08-2025



## మహీంద్రా యూనివర్సిటీలో ఘనంగా స్నాతకోత్సవం..

### 950 మందికి డిగ్రీలు ప్రదానం..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

హైదరాబాద్‌లోని మహీంద్రా యూనివర్సిటీలో నాలుగో వార్షిక స్నాతకోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బహదూర్‌పల్లిలోని క్యాంపస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 950 మంది విద్యార్థులు డిగ్రీలు అందుకున్నారు. ఇందులో 13 మంది పీహెచ్‌డీ స్కాలర్‌లు కూడా ఉన్నారు. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, విద్య విభాగాల నుంచి గ్రాడ్యుయేట్ అయిన విద్యార్థులకు ఈ డిగ్రీలను ప్రదానం చేశారు.

### ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్:

ఈ వేడుకలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 21 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. ముఖ్యంగా, కంప్యూటర్ ఎయిడెడ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ విభాగంలో శరత్ చంద్ర 10.0 సీజీపీఏతో, అలాగే ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సోడాదశి రాహుల్ 9.82 సీజీపీఏతో బంగారు పతకాలు సాధించి సత్తా చాటారు. ఈ ఏడాది ఎంబీఏ, ఎల్.ఎల్.బి, ఎం.ఏ, బీటెక్ నానోటెక్నాలజీ కోర్సులకు ఇది మొదటి స్నాతకోత్సవం కావడం విశేషం.దిగ్గజాల సమక్షంలో స్నాతకోత్సవం:ఈ కార్యక్రమానికి మహీంద్రా గ్రూప్ చైర్మన్, మహీంద్రా యూనివర్సిటీ ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా అధ్యక్షత వహించాగా.. డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ కో–చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జి.వి. ప్రసాద్ ముఖ్య అతిథిగా




హాజరయ్యారు. టెక్ మహీంద్రా సీఈఓ ఎండీ మోహిత్ జోషి గౌరవ అతిథిగా విచ్చేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ యాజులు మెదురి, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లి దండ్రులు ఈ వేడుకలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన వైస్ ఛాన్సలర్ యాజులు మెదురి, విద్యార్థులు తమ రంగాల్లో అర్థవంతమైన కృషి చేసేలా తీర్చిదిద్దడమే యూనివర్సిటీ లక్ష్యమని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో యూనివర్సిటీ సాధించిన విజయాలను కూడా వివరించారు.

### భవిష్యత్తుపై ప్రముఖుల సందేశం:

ముఖ్య అతిథి జి.వి. ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు నిరంతరం నేర్చుకోవాలని, సహకారంతో పని చేస్తూ కొత్త ఆలోచనలకు స్వాగతం పలకాలని సూచించారు. సవాళ్లను ఎదుర్కొనేందుకు అనుభవం, పరిశోధన ఎంత ముఖ్యమో ఆయన వివరించారు.ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ, మెరుగైన ప్రపంచాన్ని నిర్మించే ప్రపంచ పౌరులను



తయారు చేయడమే తమ విశ్వవిద్యాలయం లక్ష్యమని చెప్పారు. సుస్థిరమైన, సమ్మిళిత వ్యవస్థలను రూపొందించడానికి విద్యార్థులు తమ విజ్ఞానాన్ని ఉపయోగించాలని పిలుపు నిచ్చారు. భవిష్యత్తును తీర్చిదిద్దడంలో బాధ్యత, నమ్మకం, చర్య ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. గౌరవ అతిథి మోహిత్ జోషి మాట్లాడుతూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యావిధానాన్ని రూపొందించడంలో మహీంద్రా యూనివర్సిటీ ముందుందని ప్రశంసించారు. ఇండస్ట్రీ– అకాడెమియా సహకారం ద్వారా విద్యార్థులను భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేయాలని ఆయన అన్నారు...

## నిరాశ్రయుల గుర్తింపు - వారి ఆశ్రయం కోసం ప్రత్యేక కార్యక్రమం...

### బాలానగర్ సీఐ నర్సింహా రాజు



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

సైబరాబాద్ కమీషనరేట్ పరధిలో పెరుగుతున్న నిరాశ్రయుల మరణాలు, వాటి ప్రభావంతో తల్లెత్తుతున్న శాంతిభద్రతల సమస్యలను పరిష్కరించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి ఆదేశాల మేరకు బాలానగర్ పోలీసులు సోమవారం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, నిరాశ్రయుల వివరాల సేరణ, వారి పునరావాసం కోసం ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం:సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, వీధుల్లో నివసించేవారు, మానసిక వికలాంగులు, చెత్త ఏరుకునేవారు, తాగుబోతులను గుర్తించి వారి వివరాలు సేకరించి, వారికి ఆశ్రయం కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. మానసికంగా ప్రభావితమైన వారికి అవసరమైన వైద్య సేవలు అందించి, ఆ తర్వాత పునరావాస కేంద్రాలలో వారికి వసతి కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ముందు జాగ్రత్త చర్యలు.ఈ కార్యక్రమం కింద బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రార్థనా స్థలాలు, మతపరమైన ప్రదేశాలను గుర్తించి, వాటికి జియో–ట్యాగింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు సీఐ తెలిపారు. అంతేకాకుండా, ప్రార్థనా మందిరాల కమిటీ సభ్యులను ముందు జాగ్రత్త చర్యగా సీసీటీవీ కెమెరాలు, కాంపౌండ్ వాల్, గేట్, లాక్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ చర్యల ద్వారా నిరాశ్రయుల సమస్యను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని పోలీసులు భావిస్తున్నారు...

## సురేష్ కు లాంగ్ జంప్‌లో గోల్డ్, షాట్ పుట్ లో బ్రాంజ్ మెడల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో భాగంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన ఈ. సురేష్ లాంగ్ జంప్, షాట్ పుట్ విభాగంలో మెడల్స్ సాధించాడు. తెలంగాణ రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల సికింద్రాబాద్ లోని జిమానా గ్రౌండ్ లో నిర్వహించిన ఆఫ్ సీజన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో భాగంగా సురేష్ 45 ఏళ్లపై వయసు కేటగిరిలో ప్రాతినిధ్యం వహించాడు. ముందుగా షాట్ పుట్ విభాగంలో 8.30 మీటర్ల దూరాన్ని విసిరి మూడవ స్థానాన్ని దక్కించుకొని బ్రాంజ్ మెడల్ అందుకున్నాడు. అనంతరం లాంగ్ జంప్ లో 4.39 మీటర్ల దూరం దూకి గోల్డ్ మెడలను సాధించాడు. దీంతో తన వ్యక్తిగత ఖాతాలో రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో రెండు మెడల్స్ నమోదు చేసుకున్నాడు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నాడు. మెడల్స్ సాధించిన సురేష్ ను నిజామాబాద్ జిల్లా మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శీను నాయక్, అసోసియేషన్ బాధ్యులు గోపిరెడ్డి, కె. వి. కిరణ్ కుమార్, నితారెడ్డి తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## గాంధారి కేజీబీవీ బాలికల పాఠశాలలో ఆరోగ్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో (కేజీబీవీ) ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ మహమ్మద్ ఇస్తియానాథ్, డాక్టర్ గౌతమి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వసతిగృహంలోని బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని, ఇందులో కొంత మంది విద్యార్థులకు అవసరమైన మందులు అందజేశామని తెలిపారు. బాలికల ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పించడమే శిబిర ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నరు , తరచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ ఎల్లేశం, ఏఎన్ఎం జయసుధ, కస్తూర్బా హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీతో అన్నదమ్ముల అంతిమయాత్ర



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామం లోని రెడ్డి చెరువులో ఆదివారం రాత్రి మృతిచెందిన అన్నదమ్ములు కంభం నాగేశ్వరరావు,కంభం సత్య నారాయణ అంతమ యాత్ర గ్రామంలో భారీ ఊరేగింపుతో పుర వీధుల ద్వారా ఊరేగించి స్మశాన వాటికకు తీసుకు వెళ్లినారు. అన్న దమ్ముల పార్థీవ దేహాల పై కాంగ్రెస్ జెండాను కప్పినారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభి మానులు, నాగేశ్వరరావు, సత్య నారాయణ కుటుంబ, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .నాగేశ్వరరావు పెద్ద కొడుకు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినారు.

## రెంజల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నేడు శంకుస్థాపన...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి సహకారంతో నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జరగనున్నాయి.ఈ కార్యక్రమాలకు బీజేపీ రెంజల్ మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్,ఎడపల్లి మండలం అధ్యక్షుడు ఇంద్ర కరణ్ ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, నిజామాబాద్ జిల్లా స్థానిక సంస్థల ప్రబారి మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, మెడపాటి ప్రకాష్ రెడ్డి వంటి ప్రముఖులు.ఈ కార్యక్రమాల్లో పాల్గొననున్నారని క్యాతం యోగేష్, ఇంద్రకరణ్ లు తెలిపారు. రెంజల్ మండలంలోని నీల గ్రామంలో హనుమాన్ వ్యాయామశాల మరియు ఎమ్మార్పీ ఎస్ భవనానికి ప్రహరీ గోడ నిర్మాణాలకు భూమి పూజలు చేయనున్నారని, రెంజల్ తో పాటు దూపల్లి గ్రామాలలో హనుమాన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేస్తారని తెలి పారు. అలాగే ఎడపల్లి మండల కేంద్రంలోని గంగమ్మ ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణం, రజక సంఘం భవన నిర్మాణానికి భూమి భూమి పూజ, ఇంటింటికి బిజెపి,ఇంటింటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పార్టీ జనరల్ సెక్రటరీ ఈర్ల రాజు,గాండ్ల ప్రసాద్ కూడా పాల్గొననున్నారని,ఈ సందర్భంగా క్యాతం యోగేష్ ప్రజ లందరూ ఈ కార్యక్రమాలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అభివృద్ధి కార్య క్రమాలతో పాటు, బీజేపీ ఆధ్వర్యంలో 'ఇంటింటికీ బీజేపీ', 'ఇంటింటికీ బూత్ అధ్యక్షుడు' వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించ నున్నారని క్యాతం యోగేష్, ఇంద్రకరణ్ లు తెలిపారు.ద్వారా ప్రజలకు నేరుగా చేరువ అవ్వాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు.

## కెప్టెన్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన పోలీస్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కరోనా సమయంలో సేవలందించిన విద్యుత్ సౌదా జట్టు కెప్టెన్ శ్రీనివాస్ రెడ్డిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఘనంగా సన్మానించారు. అమెరికన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొంది విద్యుత్ సౌధాలో అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరెడ్డి సమాజ సేవా చురుకుగా పాల్గొని కరోనా సమయంలో ఆయన అందించిన సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎస్ఈ రాపల్లి రవీందర్, విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## "ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి"

### రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ

### జీజీహెచ్, వైద్య కళాశాలల సందర్శన

### జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులతో సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. సోమవారం ఆయన నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలను సందర్శించారు. ముందుగా జీజీహెచ్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తో కలిసి ఒక్కో విభాగం వారీగా అందిస్తున్న వైద్య సేవల గురించి చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఇంకనూ అవసరం ఉన్న మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. సదుపాయాల మెరుగుదల కోసం తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హెల్త్ పాలసీకి అనుగుణంగా ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందించాలని హితవు పలికారు. మెరుగైన చికిత్సతో పాటు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ ఆసుపత్రులలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారని ప్రశంసించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని, కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలందించాలన్నారు. తద్వారా రాష్ట్రాన్ని ఆరోగ్యవంతమైన తెలంగాణగా తీర్చిదిద్దాలని వైద్యులకు హితవు పలికారు. ఎంతో నమ్మకంతో ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి వారి మనోభావాలు గౌరవిస్తూ సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. చికిత్స వివరాలను రోగి కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలన్నారు. తద్వారా వారిలో నమ్మకం పెంపొందించాలని సూచించారు. అనంతరం మెడికల్ కాలేజీ పనితీరుపై ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్ తో కలిసి సమీక్షించారు. వైద్య విద్యార్థుల శిక్షణలో భాగంగా కమ్యూనిటీ ఆరోగ్య శిబిరాల నిర్వహణపై చైర్మన్ తారిఖ్ అన్సారీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమీక్షలో వివిధ విభాగాల హెచ్ఓడీలు, డాక్టర్లు, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ సాగుపై రైతు విజ్ఞాన యాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మధిర డివిజన్ పరిధిలో బోనకల్ మరియు చింతకాని మండలాల రైతులకు ఆయిల్ పామ్ సాగుపై, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు విజ్ఞాన యాత్ర నిర్వహించడం జరిగింది.రైతు విజ్ఞాన యాత్ర లో సత్తుపల్లి మండలంలో బేతుపల్లి గ్రామంలో గల ఆయిల్ పామ్ తోటలను సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర) స్వర్ణ విజయ చంద్ర ఆధ్వర్యం లో సందర్శించడం జరిగింది. క్షేత్ర సందర్శనలో ఆయిల్ పామ్ సాగులో అనుభవజ్ఞులైన రైతుల ద్వారా వారు చేపట్టే యాజమాన్య పద్ధతులు మరియు ఆయిల్ పామ్ సాగు చేయడం వలన పొందే ప్రయోజనాలు గురించి తెలియజేయడం జరిగింది. ఆయిల్ పామ్ లో సాగు చేస్తున్నటువంటి అంతర పంటల సాగు వక్క, మిరియాలు, కోకో వంటి పంటల సాగు మరియు పొందే ఆదాయం గురించి తెలుసుకోవడం జరిగింది. అదే విధంగా దమ్మపేట మండలం లో గల అప్పారావుపేట నందు గల ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సందర్శించడం జరిగింది.సందర్శనలో రైతులకు ఫ్యాక్టరీ సిబ్బంది ద్వారా ముడి పామ్ ఆయిల్ ఉత్పత్తి విధానం మరియు ఆయిల్ దిగుబడి గురించి రైతులకు తెలియజేయడం జరిగింది.రైతు విజ్ఞాన యాత్రకు వచ్చిన రైతులు, ఈ క్షేత్ర సందర్శనలో ఆయిల్ పామ్ సాగు చేపట్టడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం వలన ఆయిల్ సాగు చేయడానికి సుముఖత వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు సోములపల్లి మానస, ఉ



ద్యాన వన అధికారి(మధిర) విష్ణు, బోయినపల్లి రాము, మురికిపుడి తేజ, బద్దల కార్తీక, ధారగాని కళ్యాణి, షేక ఫాతిమా ఆయిల్ పామ్ ఏరియా అధికారి బి. నరేష్, చింతకాని మండల రైతులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించే విధంగా సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు ప్రజలు మున్సిపాలిటీ లోని 2వ వార్డులో గల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి సమీకృత కూరగాయల మార్కెట్ లో లక్కీ డ్రా పద్ధతి ద్వారా ఎంపికైన దుకాణ లబ్ధిదారులు తమ దరఖాస్తులో లక్కీ డ్రా ద్వారా ఎంపికైన లబ్దిదారులకు అలాట్మెంట్ లెటర్ ఇచ్చి షాపు లీజు అగ్రిమెంట్ చేయాలని కోరారు. విద్యార్థి జన సమితి ప్రతినిధి బచ్చలి ప్రవీణ్ కుమార్ తన దరఖాస్తులో మందమర్రి మండలం పొన్నారం గ్రామంలోని వసతి గృహాన్ని అందుబాటులోకి తెచ్చి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. హాజీపూర్ మండలం గుడిపేట, ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులు



ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముంపుకు గురైన వారికి పున రావాసంలో భాగంగా గ్రామ అభివృద్ధి కొరకు కేటాయించిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమిస్తున్నారని, ప్రజా ప్రయోజనార్థం కేటాయించబడిన భూమిని కాపాడాలని కోరారు. జైపూర్ మండల కేంద్రానికి చెందిన సహెరాబాను తనకు ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింప చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం సబ్బెపెల్లి గ్రామానికి చెందిన గెడ మారు, తన కుటుంబ సభ్యులు గ్రామ శివారులో గల తమ భూమిలో తాతల నుండి సాగు చేసుకుంటున్నామని, ఇప్పుడు కొందరు తమను భూమిలోకి రానివ్వకుండా అడ్డుకుని భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని, ఈ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు పట్టణంలోని కుమ్మరిబొగుడ ప్రాంతానికి చెందిన సర్వర్ ఉన్నిసాబేగం తనకు రావలసిన వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం సికినం గ్రామానికి చెందిన గాదె పోశక్క తనకు గల భూమి పట్టా పాస్ పుస్తకంలో తక్కువ విస్తీర్ణం నమోదు అయిందని, మిగిలిన భూమి వేరే వారి పేరిట నమోదు అయిందని, ఈ పొరపాటును సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం షెట్ పల్లి గ్రామానికి చెందిన చింతల అర్జయ్య గ్రామ శివారులో తనకు గల భూమిలో కొందరు దౌర్జన్యంగా చొరబడి భూమిని దున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండల కేంద్రానికి చెందిన కొరివి కత్తెరసాల తాను మరో ఇద్దరితో కలిసి భూమి కొనుగోలు చేశానని, వారిలో ఒకరు చనిపోవడంతో మొత్తం భూమిని తమకు తెలియకుండా విక్రయించారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించాలి

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదిదారుల నుంచి 14 ఫిర్యాదులను స్వీకరించారు. నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి సోమవారం మాదిరిగా ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని వివరించారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## ఫీజు బకాయిలు విడుదల పై మాట తప్పిన ప్రభుత్వం

## విద్యార్థుల ఇబ్బందులు, బడ్జెట్ కళాశాలల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చాలి

## ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం డిచ్పల్లి మండలంలోని ఎస్ పి ఆర్ జూనియర్ కళాశాలలో నవీన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను సకాలంలో విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందని, 2022 - 23, 2023 - 24, 2024 - 25 విద్యాసంవత్సరాలకు సంబంధించి మొత్తం 3 విద్యాసంవత్సరాల నిధులు మొత్తం పెండింగ్ లో ఉన్నాయని, దాదాపు రూ.8,300వేల కోట్ల పై ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. విద్యాసంవత్సరం పూర్తి అయ్యాక ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక పోవడంతో సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు నాన ఇబ్బందులు పడుతున్నారని, అనేక కళాశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని అనడంతో తల్లితండ్రులు అప్పులు చేసి ఫీజు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ అధికారంలో రాగానే ఫీజు విడుదల చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తి అవుతున్నా ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పుతున్నారన్నారు. ఒకసారి సెటిల్మెంట్ రూపంలో ఫీజు బకాయిల విడుదల అని సెమిస్టర్ పరీక్షలు బహిష్కరిస్తే పరీక్షలు నిర్వహిస్తేనే విడుదల చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని, కనీసం ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో పెండింగ్లో ఉన్న చలాన్ల నిధులు అయిన విడుదల చేస్తే కొద్ది ఉపశమనం కలుగుతుందని అన్నారు. అదే విధంగా బడ్జెట్ కళాశాలలు సైతం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో తీవ్ర కష్టాలు ఎదుర్కొంటూ అద్దె కట్టలేక, బోధన




బోధనేతర సిబ్బందికి సకాలంలో జీతాలు ఇవ్వలేనీ పరిస్థితి ఉందని, ప్రభుత్వం ఓట్ల కోరకు రైతులకు రైతు భరోసా పైసలు ఇచ్చి విద్యార్థుల ఫేస్బుక్ విడుదల చేయకపోతే విద్యార్థులు తల్లిదండ్రుల ఓట్లు ఎలా పడతాయని, ప్రజాప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం అయిందని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పది రోజుల్లో ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కమిటీ ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కుశాల్, జిల్లా నాయకులు నవీన్ కృష్ణ, మైపాల్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అబ్దుల్, కుమార్, విజయ్, శశికాంత్, చరణ్, విక్రమ్, నితిన్, రావు, శివ, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బందిని నియమించి అవసరమైన మందులను అందుబాటులో ఉంచి అందిస్తున్న మెరుగైన వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలను సందర్శించి వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత ఎంతో అవసరమని, విద్యార్థులు ఆహారం, త్రాగునీరు తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు పాఠ్యంశాలు బోధించి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజాలో పాల్గొన్న తహసీల్దార్...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

శ్రావణమాసం సందర్భంగా బోధన్ పట్టణంలోని శ్రీ ఏకచక్రేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సోమవారం శివాలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమాలలో బోధన్ తహసీల్దార్ విట్టల్ పాల్గొని పూజలు నిర్వహించారు.ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహారాష్ట్ర బిలోలి గ్రామానికి చెందిన ఆర్గుళ్వార్ శంకర్,నర్సింలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ హరికాంత్ చారి,పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# షీ టీమ్ తో మహిళలు, పిల్లలకు భద్రత,భరోసా

## షీ టీం జిల్లా ఎస్ఐ హైమ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా కల్పించడం కోసమే షీ టీం పనిచేస్తుందని జిల్లా షీ టీం ఎస్ఐ హైమ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని హైటెక్ సిటీలో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు జిల్లా షీ టీం ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా షీ టీం ఎస్ఐ హైమ మాట్లాడుతూ, ముందుగా జిల్లాలో ఉన్న షీ టీమ్, దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, టి సేవ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, ఫోకో యాక్ట్, సోషల్ మీడియా, దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు శ్రవణ్, జ్యోతి, శ్రీలత, పాఠశాల ప్రిన్సిపాల్ రజిత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొలం గట్లు కత్తిరించడం వల్ల రైతులకు లాభాలు

## మండల ఏఈఓ ముత్యం తిరుపతి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

వరి పొలంలో గట్లు కత్తిరించడం వల్ల రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరడంతో పాటు సౌలభ్యంగా ఉంటుందని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తెలిపారు. సోమవారం మండలంలోని ఆదిల్ పేట్ గ్రామంలో కొట్రంగి శ్రీనివాస్ కు చెందిన వరి పొలంలో గట్లు కత్తిరించడం వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి పొలంలో మడులను సూచించే గట్లను ఇరువైపులా తప్పనిసరిగా కత్తిరించాలని, దీంతో పొలం గట్లపై పెరిగే వివిధ రకాల కలుపును, వివిధ రకాల కీటకాలను ఆశ్రయించే కలుపును నివారించవచ్చునని తెలిపారు. పొలం గట్లు సైజులో పెద్దగా ఉండటం వలన ఎలుకలు ఆవాసం ఏర్పరచుకొని, పంటకు నష్టం కలగజేస్తాయని, గట్లను కత్తిరించినప్పుడు బురద మట్టిని గట్టుపైన వేయడంతో పొలం గట్లపై పెరిగే వివిధ రకాల కలుపు మొక్కల ఎదుగుదలను అడ్డుకొని, చీడపీడల బెడదను తగ్గించుకోవచ్చునని వివరించారు. ముఖ్యంగా వరిగడ్డి చిలుక అను కీటకము తనకున్న తొండ వంటి నిర్మాణాన్ని పొలం గట్లను చొప్పించి గుడ్లు పెడుతుందని, ఈ గుడ్లు కీటకాలుగా మారి, వరి పైరును ఆశించి, నష్టాన్ని కలగజేస్తాయని తెలిపారు. పొలం గట్లను కత్తిరించడం వలన ఈ కీటకాన్ని ఆదిలోనే అదుపులో ఉంచుకోవచ్చునన్నారు. దీంతో రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గుతుందని తెలిపారు. అదేవిధంగా రైతులు పొలాన్ని పరిశీలించుటకు శుభ్రమైన పొలం గట్లు అనుకూలంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-

మండలంలోని వెంకటపూర్ గ్రామంలో సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్ఈ జాడే ఉత్తమ్, డిఈఎంఎ కైసార్ లు మాట్లాడుతూ, రైతులకు విద్యుత్ మీటర్లకు కెపాసిటీ బిగించుకోవడం, వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి ఏఈ ఏ ప్రభాకర్, లైన్ మెన్ సతీష్, రైతులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (05-08-2025)_times of varha main (13-2).qxd 8/5/2025 6:43 AM Page 6

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

**బిజెపి నాయకుడు రఘునాథ్ వెరబెల్లి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని బిజెపి నాయకుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. బీజేపీ మహా సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం హాజీపూర్ మండలం పడ్తాన్ పల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమానికి పైన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి, ప్రజలను కలిసి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత 11 సంవత్సరాలుగా పేద ప్రజల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, దేశ ప్రధాని మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల పాలనలో పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామీణ ప్రాంతాల రోడ్ల అనుసంధానం, ప్రతి ఇంటికి మరుగు దొడ్లు వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాలను మోదీ గారి ప్రభుత్వం అభివృద్ధి చేసిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత 20 నెలల పాలనలో ఎన్నికల సమయంలో హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. మహిళకు నెలకు 2500 రూపాయలు, నిరుద్యోగ యువతకు 4వేల రూపాయలు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ల పెంపు, కౌలు రైతులకు 12 వేల రూపాయలు వంటి అనేక హామీలు ఇచ్చి, అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ముఖ్యంగా హాజీపూర్ మండ లంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు బాధిత ప్రజలకు ఇప్పటి వరకు ప్రభుత్వం పరిహారం అందించ కుండ ముంపు బాధిత ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రజలు భూములు ఇచ్చి 20 ఏండ్లు గడుస్తున్నా ఇంతవరకు పరిహారం అందించలేదన్నారు. గత ఏడాది గోదావరి అవతలి వైపు ఉన్న వెల్గటూరు మండలంలో 18 కోట్ల రూపా యలు కానీ మన ఎమ్మెల్యే కు మాత్రం ముంపు బాధితులు అంటే పట్టింపు లేదని, వారికి



నష్ట పరిహారం ఇప్పించడంలో పూర్తి గా విఫలం అయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గడ్డం స్వామి రెడ్డి, ఎనగందుల కృష్ణ మూర్తి, గాజుల ముఖేష్ గౌడ్, బియ్యాల సతీష్ రావు, మాధవరపు వెంకట రమణ రావు, మడిపెల్లి సత్యం, హనుమండ్ల శ్రీనివాస్, కొట్టే ప్రశాంత్, రాజనర్సు, అయిలవేని సతీష్, రాజు లు పాల్గొన్నారు.

## బలాన్పూర్‌కు ప్రభుత్వ పాఠశాలను మంజూరు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని తాండూరు మండలం బలాన్పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయ సముదాయాలు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బలాన్పూర్ గ్రామంలో 150 మంది జనాభా కలిగిన ఆదివాసి, గిరిజన ప్రజలు జీవిస్తున్నారని, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఈగ్రామాన్ని ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2002 వరకు ఈ గ్రామంలో పాఠశాల ఉండగా, పాఠశాల భవనం లేకపోవడంతో మర్రిచెట్టు కింద విద్యార్థులకు పాఠాలు నేర్పించే వారిని, భవనం లేకపోవడంతో అక్కడ పాఠశాలను మూసివేశారన్నారు. అప్పటినుండి ఇప్పటి వరకు గ్రామంలో పాఠశాల తోపాటు కనీసం అంగన్వాడి కేంద్రం సైతం లేదని తెలిపారు. చదువుకోవాలని ఆసక్తి గల కొంతమంది పిల్లలు మూడు కిలోమీటర్ దూరంలో ఉన్న రేచిని గ్రామపంచాయతీలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుకుంటున్నారన్నారు. గ్రామంలోని మరికొంతమంది పిల్లలు పనులకు వెళుతుండగా, కొంతమంది బంధువుల, స్నేహితుల ఇళ్లలో ఉంటూ, మరి కొంతమంది గురుకులలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. 20 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల గ్రామంలో పాఠశాల లేకపోవడం కనీసం అంగన్వాడి కేంద్రం లేకపోవడం అధికారుల ప్రజాప్రతినిధుల పాలనకు నిదర్శనమని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని, బలాన్పూర్ గ్రామానికి పాఠశాల మంజూరు చేసి, తరగతులు ప్రారంభించాలని కోరారు.

## పంట ఉత్పత్తుల మద్దతు ధర పెంపు

**జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండి షహబుద్దీన్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రైతు సంక్షేమంలో భాగంగా ఖరీఫ్ 2025-26 సీజన్ కు గాను పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధరను పెంచడం జరిగిందని జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండి షహబుద్దీన్ సోమవారం ప్రకటనలో తెలిపారు. వరి సాధారణ రకానికి 2369 రూపాయలు, గ్రేడ్ -ఏ రకానికి 2389 రూపాయలు, జొన్నలు హైబ్రిడ్ రకానికి 3699 రూపాయలు, మాల్దండి రకానికి 3749 రూపాయలు, సజ్జలు 2775 రూపాయలు, రాగులు 4886 రూపాయలు, మొక్కజొన్న 2400 రూపాయలు, కందులు 8000 వేల రూపాయలు, పెసర్లు 8768 రూపాయలు, మినుములు 7800 రూపాయలు, పల్లికాయ 7263 రూపాయలు, ప్రొద్దుతిరుగుడు గింజలు 7721 రూపాయలు, సోయాబిన్ (ఎల్లో) 5328 రూపాయలు, నువ్వులు 9846 రూపాయలు, నైజర్ సీడ్ 9537 రూపాయలు, పత్తి మధ్యరకం గింజ 7710 రూపాయలు, పొడవు రకం గింజ 8110 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని వివరించారు. రైతులు ఈ విషయాన్ని గమనించి, తమ పంట ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని, కనీస మద్దతు ధర పొందాలని సూచించారు.

## 'లాస్యకు బెస్ట్ టాలెంట్ అవార్డు'

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఎన్. లాస్య బెస్ట్ టాలెంట్ అవార్డును గెలుచుకుంది. ముబారక్ నగర్ లోని విజయ్ హై స్కూల్ లో 3వ తరగతి చదువుతున్న లాస్య... శివ డాన్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో నిర్వహించిన నేషనల్ డాన్స్ కాంపిటీషన్ - 2025 ఉత్సవంలో లాస్య ప్రాతినిధ్యం వహించింది. ఇందులో భాగంగా కూచిపూడి భరతనాట్యం ఉత్సవంలో పాల్గొని బెస్ట్ టాలెంట్ అవార్డు, ప్రశంస పత్రాన్ని అందుకున్నట్లు విజయ్ హై స్కూల్ కార్యదర్శి డాక్టర్ అమృతలత తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి. విజేత చేతుల మీదుగా అవార్డు గెలుచుకున్న చిన్నారి లాస్యను అభినందించారు.

## వైద్య విద్యార్థులు పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందేలా చూడాలి

**రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మెడికల్ కాలేజీ అనుబంధంగా ఉన్నందున దీని వల్ల రోగులు, వైద్య విద్యార్థులు పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారి సూచించారు. జీజీహెచ్, మెడికల్ కాలేజీల పనితీరు, నిర్వహణకు సంబంధించి సమగ్ర అంశాలను పొందుపరుస్తూ కమిషన్ కార్యాలయానికి నివేదికలు పంపాలని చైర్మన్ సూచించారు. కాగా ఆసుపత్రి, మెడికల్ కాలేజీలను సందర్శించిన రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణమోహన్ పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.

## జి.జి. కళాశాలలో విజయవంతంగా మొక్కలు నాటే కార్యక్రమం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల "తపస్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్, విద్యార్థులు జి.జి. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. తపస్ ఫౌండేషన్ స్థాపక అధ్యక్షుడు విపుల్ సింగ్ దేశంలోని 52 పట్టణాలలో రెండు లక్షల మొక్కలు నాటే ఉద్దేశంలో భాగంగా ప్రాజెక్టు కోఆర్డినేటర్ స్నేహదీప్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రకృతిని కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ నరేష్, నాగజ్యోతి, దస్తప్ప, రజిత, వెంకటరమణ, సుధాకర్, పి.ఆర్.ఓ డాక్టర్ దండు స్వామి, డాక్టర్ రంజిత, వినయ్ కుమార్,ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, అధ్యాపకులు మొక్కలు నాటారు.

# గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో గ్రామీణ స్థాయి నుండి ప్రజా సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే విధంగా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంక టేశ్వర్ రావు లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎపిఓలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సాంకేతిక సహాయకులతో నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్ఎంఎంఎస్) నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా చేపట్టి త్వరగా పూర్తి చేసే



విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎన్ఎంఎంఎస్ నిర్వహణలో భాగంగా సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని, ఫొటోలు అప్లోడింగ్, జియో ట్యాగింగ్ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పరిధిలో పరిమితి ఉన్న మేరకు మురుగు కాలువల నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటు, మొక్కల పెంపకంలో ఉద్యాన మొక్కల అభివృద్ధిపై దృష్టి సారించాలని, పత్తి పంట సాగులో అంతర పంటగా మునగ సాగు చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని, ఇందులో భాగంగా మండలానికి ముగ్గురు, నలుగురు రైతులను ఎంపిక చేసి పైలెట్ ప్రాజెక్టు క్రింద సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల సొంత భవనాలు ఉండే విధంగా భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మండల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల నిర్వహణకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, నాటిన మొక్కల సంరక్షణ, నీటి సరఫరా సంబంధిత బిల్లులు సమర్పించాలని, సామాజిక ఇంకుడు గుంతల ఏర్పాటును అభివృద్ధి చేయాలని తెలిపారు. అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ప్రహారీగోడ నిర్మాణాలను దాదాపుగా పూర్తయ్యాయని, వంటశాల, మూత్రశాలలు లేని పాఠశాలలను గుర్తించి పనులను చేపట్టాలని, బాలురు, బాలికల మూత్రశాలలు వేరువేరుగా ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలలో అన్ని సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**రాష్ట్ర ప్రభుత్వం ధర్నాకు టీఎన్జీవో సంపూర్ణ మద్దతు**

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి,**

**కార్యదర్శి భూముల రామ్మోహన్**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ లు డిమాండ్ చేశారు. సోమవారం టీఎన్జీవో భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రిజర్వేషన్లు అమలుకు ఆగస్టు 5, 6, 7న రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన బీసీ రిజర్వేషన్ ధర్నాకు జిల్లా టీఎన్జీవో తన సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. బీసీల న్యాయమైన పోరాటమైన మీమెంతో మాకంతా వాటా అనే నినాదాన్ని నిజం చేయడంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి, దాని అమలుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం హర్షనీయమన్నారు. రాష్ట్రపతి వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ కు ఆమోదం తెలపాలని కోరారు. ఢిల్లీలో నిర్వహించు ధర్నాను విజయవంతం చేయడానికి టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అధ్యక్షతన సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో బృందం ఢిల్లీ వెళ్తుందని తెలిపారు. ఈ సమావేశంలో టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు రావు, కోశాధికారి అనుముల సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రామ్ కుమార్, తిరుపతి, సంయుక్త కార్యదర్శి రవికిరణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, ఉపాధ్యక్షులు ప్రకాష్ లు పాల్గొన్నారు.

## పరేడేలతో ప్రైవేటు సెక్యూరిటీ గార్డులను ఇబ్బందులకు గురి చెయ్యవద్దు

**పరేడే అలవెన్స్ చెల్లించాలి**

**ఎస్సికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్**




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియా పరిధిలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు నెలకు 6 పరేడేలు చేయాలని, లేకుంటే వారి విధులను అధికారులు ఆపమనడం సరైన పద్ధతి కాదని, పరేడ్ల పేర్లతో సెక్యూరిటీ గార్డులను ఇబ్బందులకు గురి చేయవద్దని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో సెక్యూరిటీ గార్డుల పరేడ్ అనంతరం వారితో ఆయన మాట్లాడుతూ, పరేడేలు చేసే కార్మికుకు పరేడే అలవెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. సెక్యూరిటీ గార్డుల టెండర్ లో పరేడే చేయించాలనే నిబంధనే లేదని, సెక్యూరిటీ గార్డులకు కనీస పరేడే అవగాహన ఖచ్చితంగా ఉండాలి కాబట్టి కొంత ట్రైనింగ్ ఇవ్వాల్సిందే కానీ పరేడ్ పేరుతో వారిని ఇబ్బందులకు గురి చేయ వద్దన్నారు. పర్మినెంట్ సెక్యూరిటీ గార్డులు పరేడే చేస్తే వారికి పరేడే అలవెన్సులు యాజమాన్యం చెల్లిస్తుండగా ఎస్ అండ్ పిసి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు మాత్రం ఒక్క రూపాయి సైతం చెల్లించకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. యాజమాన్యం పరేడే అలవెన్సులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఖచ్చితంగా నెలకు 6 పరేడేలు చేయకపోతే విధులు ఆపుతూ, వారి కడుపుకొట్టే పని చేయడం సరైన పద్ధతి కాదని సూచించారు. సెక్యూరిటీ గార్డులు విధులు చేస్తు, మరల పరేడే చేయడం వలన వారు మానసికంగా, శారీరకంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈవిషయమై అధికారులు సానుకూలంగా స్పందించి, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 05-08-2025



# మాట తప్పని మందుల.. మడమ తిప్పని సామేల్..

### అనాధ పిల్లలకు 50 వేలు సహాయం చేసిన ఎమ్మెల్యే

### ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి ఎమ్మెల్యే మందుల సామిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూహాఇందిరమ్మ రాజ్యంలోనే నూతన ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి ఒక్క ఇల్లు కూడా పేదవారికి నిర్మించలేదని మండిపడ్డారు. అంతేకాకుండా రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని ఎద్దేవ చేశారు. రూ.40 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేయిస్తానన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 30 లక్షలతో ఈ గ్రామానికి మోరీలు, ఇతర పనులను కూడా చేస్తానన్నారు. బీసీకమ్యూనిటీ హాల్‌ను నూతనంగా నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానంతరం తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన సన్నాయిల వెంకటేష్ ఇటవల అకాల మరణం చెందడం వలన వారి కుటుంబం రోడ్డున పడింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామిల్ వారి ఇద్దరు కుమార్తెలకు పై చదువుల కొరకు రూ.50వేలను ఆర్థిక సహాయం చేసి కుటుంబాన్ని ఆదుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నాయిల రిషిక, రిత్వికల పై చదువుల కోసం ఎంతైనా ఖర్చు పెడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వెంపటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఝాన్సీ రెడ్డిని చొరవ తీసుకుని ఇద్దరు పిల్లల పేరుతో జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, బిసిసిబి చైర్మన్ గుడిపాటి సైదులు , తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఝాన్సీ రెడ్డి, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీలో పీజీ విద్యార్థిని ఆత్మహత్య..

### అశ్వినికి కన్నీటి వీడ్కోలు.....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



క్షణిక ఆలోచన.. ఓ నిండు ప్రాణం బలైంది. స్నేహితుల దినోత్సవం సందర్భంగా తన తోటి స్నేహితులతో కలిసి, ఎంతో ఆనందంగా గడిపిన ఆ విద్యార్థిని మనసులో ఏమైందో ఏమో తెలియదు.. కానీ ఒకేసారి వసతి గృహం లోకి వెళ్లి తలుపులు వేసుకుంది. తోటి విద్యార్థులు కూడా ఆ విద్యార్థిని ఎప్పుడు ఇలా చేస్తుంది అనుకొని ,ఒక పది నిమిషాలు ఆలోచించారు, ఎంతకు ఆ విద్యార్థిని బయటకి రాకపోవడంతో. విద్యార్థులు కిటికీ ద్వారా చూడగా, వసతి గృహం లో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది తెలంగాణ యూనివర్సిటీ పీజీ చదువుతున్న విద్యార్థిని దండు అశ్విని (24). ఈ ఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకోగా, బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం, విద్యార్థిని స్వగ్రామం కిష్టాపూర్ లో ఆమె కుటుంబ సభ్యులకు కళాశాల నుంచి సమాచారం అందింది. అప్పటికే చికిత్స నిమిత్తం దోమకొండ ఆసుపత్రికి తరలిస్తుండగా అశ్విని మృతి చెందినట్లు తోటి విద్యార్థులు తెలిపినట్లు దండు అశ్విని తండ్రి సాయిలు తెలిపారు. సాయంత్రం వరకు తన తోటి మిత్రులతో ఎంతో స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉండి ఒకేసారి గదిలోకి వెళ్లి అశ్విని ఆత్మహత్య చేసుకోవడం వెనుక, ఈ సమస్య ఉందో కుటుంబ సభ్యులకు సమాచారం అందలేదు. అశ్విని ఫోన్ డేటా చూస్తేనే అసలు అశ్విని ఆత్మహత్యకు గల కారణాలు తెలిసే అవకాశాలు ఉన్నాయని పోలీసులు వెల్లడిస్తున్నారు. సోమవారం పోస్టుమార్టం చేసి విద్యార్థిని మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సోమవారం సాయంత్రం విద్యార్థిని స్వగ్రామమైన కిష్టాపూర్ కు మృతదేహం చేరుకుంది. కన్న కూతురు ఉన్నత చదువులు చదివి ఎలాంటి విజయాలు సాధించకుండా మట్టిలో కలిసిపోవడానికి వారి కుటుంబ సభ్యులుజీర్ణించుకోలేకపోతున్నారు.

# పొన్నారంలోని వసతి గృహాన్ని అందుబాటులోకి తీసుకురావాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-

మండలంలోని పొన్నారం గ్రామంలో గల సాంఘిక సంక్షేమ శాఖ (ఎస్సీ) బాలుర వసతి గృహాన్ని అందుబాటులోకి తెచ్చి, విద్యార్థులకు న్యాయం చేయాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, పొన్నారం గ్రామంలో ప్రభుత్వ వసతి గృహం ఉన్నప్పటికీ రెగ్యులర్ వార్డెన్, సిబ్బంది కొరతతో వసతి గృహాన్ని ప్రారంభించకపోవడం వలన పొన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి వందలాది మంది విద్యార్థులు, మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల నుండి వచ్చే విద్యార్థులకు దూర భారం ప్రయాణం కావడం వలన, చాలామంది విద్యార్థులు పాఠశాల విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి, త్వరితగతిని



పొన్నారం వసతి గృహానికి రెగ్యులర్ వార్డెన్, సిబ్బందిని నియమించి, వసతి గృహాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

# విద్యార్థిని పై లైంగిక వేధింపులకు పాల్పడిన లెక్చరర్ పై పోక్సో యాక్ట్ నమోదు చేయాలి

### పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఎస్సార్ మహిళా కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని లైంగికంగా వేధించిన లెక్చరర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వినాయకనగర్ ఉన్న ఎస్సార్ మహిళ జూనియర్ కళాశాలకు వెళ్లి అమ్మాయి వద్ద వివరాలు సేకరించి మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల వద్ద లక్షల రూపాయలు వసూలు చేస్తూ కార్పొరేట్ విద్యాసంస్థల హాస్టల్లో ఇటువంటి ఘటనలకు పాల్పడం సరైనది కాదని, చాలామంది మహిళ విద్యార్థులు చెప్పుకోలేక ఇటువంటి ఘటనల వల్లే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. వెంటనే లెక్చరర్ పై, యాజమాన్యం పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు నిఖిల్, నగర నాయకులు దుర్గాప్రసాద్, మనోజ్ తదితదిరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల నేరడ గ్రామంలో సోమవారం మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల మొహంలో సంతోషాలను వెదజల్లుతున్నాయి పది సంవత్సరాల కాలం పాలించిన పాలకులు ఒక్క గృహం కూడా ఇవ్వకపోవడం దౌర్భాగ్యం అని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లబ్ధిదారులు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బంధం అర్జున్, చెవుల తిరుపతిరావు, షేక్ దస్తగిరి ,మట్టా కృష్ణ శేషులు, మట్టా వెంకట్రావు, అప్పారావు మట్టా ప్రసాద్ ,విజయరాజు షేక్ సలాం, మట్టా నరేష్, పగిళ్ళపల్లి శంకరరావు, మంచాల రవి, షేక్ మదర్, షేక్ హుస్సేన్, పంతంగి నాగరాజు, గోపి ,బండి విజయ్ ,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డీజే బంద్

### ఎస్ ఐ రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డిజే సౌండ్లు పెట్టకూడదని,డిజే యజమానులకు ఎస్ ఐ తెలిపారు.మండల పరిధిలోయున్న డిజే యజమానులను, ఆపరేటర్లను.పోలీస్ స్టేషన్ పిలిపించి సమావేశం ఏర్పాటు చేసి, వారిని ఉద్దేశించి మాట్లాడుతూ,డీజే సౌండ్ వలన వృద్ధులు మరణిస్తున్న సంఘటలు ఉన్నాయని, శుభ కార్యక్రమాలలో డిజె పెట్టి యువత బీర్లు విస్కి బంగు లాంటి మత్తు పదార్తాలు తాగి డాన్సులు చేస్తూ ప్రాణాలుపోగుట్టుకున్న సంఘటనలు ఉన్నాయని అన్నారు.కొన్ని సందర్భాలలో చిన్నచిన్న సౌండ్ బాక్షులు మాత్రమేపెట్టాలని, సూచించారు. ఎవరైనా డీజే లు వాడిన. పెట్టించిన వారిపై చట్టరిత్య కేసులు నమోదు చేయబడుతాయని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలియజేశారు.

# ఎడపల్లి అంగన్వాడీ కేంద్రం బియ్యం తరలింపులో ముగ్గురిపై కేసు నమోదు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ఎడపల్లి మండల కేంద్రంలోని అంగడి బజారులో ఉన్న అంగన్వాడీ కేంద్రం నుంచి అక్రమంగా బియ్యం తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకున్న సంఘటనపై ఎస్సై ముత్యాల రమ ముగ్గురిపై కేసు నమోదు చేశారు.ఈ ఘటన ఐదు రోజుల క్రితం జరిగింది. అంగన్వాడీ కేంద్రం నుంచి 40కిలోల బియ్యం,పాల ప్యాకెట్లు, బాలామృతం సైకిల్‌పై అక్రమంగా తరలిస్తుండగా కాలనీ వాసులు గమనించి పట్టుకున్నారు.వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణ అనంతరం అంగన్వాడీ టీచర్ పై,ఆయమ్మ కోడలుపై, బియ్యం తీసుకెళ్తున్న షేక్ అబ్దుల్లా అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా నమ్మదగిన సమాచారం అందించి సహకరించాలని ఎస్సైరమ సూచించారు.

# నరేంద్రన్ కు 3కే వాక్, 1500 రన్నింగ్ లో మెడల్స్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో భాగంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన బి. నరేంద్రన్ 3 కిలోమీటర్ల వాకింగ్ లో, 1500 మీటర్ల రన్నింగ్ లో మెడల్స్ సాధించాడు. ఇటీవల సికింద్రాబాద్ లోని జిమా□నా గ్రౌండ్స్ లో జరిగిన ఆఫ్ సీజన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో 55 ఏళ్ల పై వయసు కేటగిరీలో ప్రాతినిధ్యం వహించిన నరేంద్రన్ 3 కిలోమీటర్ల వాకింగ్ లో బ్రాంజ్ మెడల్, 1500 మీటర్ల రన్నింగ్ లో సిల్వర్ మెడల్ సాధించాడు.ఆయన ముఖ్య అతిథుల చేతుల మీదులుగా మెడల్స్ అందుకున్నాడు.

# నిషేధిత వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### చిన్న గూడూరు ఎస్సై ప్రవీణ్ కుమార్



మహబూబాబాద్ జిల్లా

ఈ రోజు చిన్నగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వాహిస్తుండగా అనుమానస్పదంగా ప్రవర్తిస్తున్న ముగ్గురు వ్యక్తులను పరిశీలించగా వారి దగ్గర ఉన్న బ్లూ కలర్ బ్రీఫ్ కేస్ లో 12.440 కేజీ ల ఎండిన గంజాయిని తరలిస్తున్నారు అట్టి ముగ్గురిని పట్టుకొని వారి వివరాలు తెలుసుకొనగా 1.లునావత్ సుమన్ %వా/శీ% రాందాస్, వయస్సుబీ 28 సంవత్సరాలు, లంబాడా, వ్యవసాయం, %=/శీ% జగ్యా తండా గ్రామం, కురవి మండలం 2. ఎలమశెట్టి సాయి కుమార్ %వా%/0 వెంకన్న, వయస్సు:29 సం.లు, %దీజ%-గౌడ్, కూలీ, %=/శీ% సూదనపల్లి గ్రామం, కురవి మండలం 3. పిట్టల రమేష్ %వా/శీ% వెంకటయ్య, వయస్సు: 34 సంవత్సరాలు, %దీజ%- గూడ, వ్యవసాయం, %=/శీ% మన్నెగూడెం గ్రామం చిన్నగూడూరు మండలం వారిపై వెంటనే ఎఫ్ఐఆర్ నామోదు చేసి వారిని రిమాండ్ చేయడం జరిగింది.

# పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అండగా నిలుస్తూ, వైద్య సహాయం అందిస్తుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, నాయకుడు సొత్కు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్ లు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బి 1 క్వార్టర్ లో సోమవారం లబ్దిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి నిధులు మంజూరయ్యాయని, లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయన్నారు. పట్టణంలోని 24 వార్డుల బాధ్యులు లబ్ధిదారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కడారి జీవన్ కుమార్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి హఫీజ్, పట్టణ సేవాదళ్ అధ్యక్షులు ఉదయ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాయ తిరుపతి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బుర్ర ఆంజనేయ గౌడ్, ఎండి ఖలీల్, ఆడెపు వేణు, జలీల్, గజ్జల నరేష్ లు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ యజమానుల మధ్య ఇసుక లొల్లి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక రవాణా అంశం బోధన్ మండలంలోని పలు గ్రామాల మధ్య చిచ్చు రాజేస్తుంది. మంజీరా సరిహద్దు గ్రామాల ట్రాక్టర్ యజమానుల తీరు వివాదాస్పదంగా మారుతుంది. మంజీరా నుంచి ఇసుక నింపి ట్రాక్టర్ లతో తీసుకువచ్చి బోధన్ పట్టణంతో పాటు పొరుగున ఉన్న మండల గ్రామాలలో ఇసుకను విక్రయిస్తారు. కల్దుర్కి,సిద్ధాపూర్,ఖండ్ గాం గ్రామాలకు చెందిన ఇసుక ట్రాక్టర్ ల ద్వారా ఇసుక రవాణా చేస్తుంటారు. ఇసుక నింపుకొని వెళ్ళడానికి కల్దుర్కి వారు మిగిలిన గ్రామాల ట్రాక్టర్ లను రానివ్వడం లేదు. మంజీరా నుంచి ఇసుక ట్రాక్టర్ లతో త రలించి విక్రయించుకోవడము ద్వారా ఆర్థికంగా నీలదో క్కుకోవచ్చనుకున్న యజమానులకు ఈ వ్యవహారం మింగుడు పడటం లేదు. మంజీరా సరిహద్దు ట్రాక్టర్ యజమానుల తీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బోధన్ పట్టణ శివారులో ఇసుక ట్రాక్టర్ లను అడ్డుకున్నారు.బోధన్ పట్టణానికి,ఇతర ప్రాంతాలకు చెందిన ట్రాక్టర్ లకు ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతర ప్రాంతాల ఇసుక ట్రాక్టర్ లను రానివ్వమని పట్టు పట్టారు. పోలీసులు జోక్యం చేసువడంతో ఆందోళన విరమించారు.

TIMES OF VARTHA (05-08-2025)_times of varha main (13-2).qxd 8/5/2025 6:44 AM Page 8



# ఎసిసిసిఏ మధ్య అవగాహన ఒప్పందం

### ప్రపంచ స్థాయి లెక్కలు, నిధుల విద్యకు తోడ్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి




రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం దంతంపల్లి గ్రామంలో ఉన్న హైదరాబాదు ఐసీఎఫ్ఏఐ విశ్వవిద్యాలయం, ప్రపంచ స్థాయిలో లెక్కలు మరియు నిధుల విద్యను అభివృద్ధి చేయడానికి బృహత్తర చర్యగా బ్రిటన్‌కు చెందిన ప్రఖ్యాత లెక్కల నిపుణుల సంఘం (ఎసిసిసిఏ)తో అవగాహన ఒప్పం దాన్ని సోమవారం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో విదా ్యర్థులు విదేశాల్లో గుర్తింపు పొందే వృత్తిపరమైన అర్హతలను సులభంగా సాధించగలిగే అవకాశం కలుగనుంది. నూతన విద్యా విధానాలు, పరిశ్రమలకు అనుగుణమైన పాఠ్యాంశాలు, ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధి, విద్యార్థులకు ఉద్యోగావకాశాల కల్పన వంటి విషయాల్లో ఈ ఒప్పందం దోహదం చేయనుంది. ఈ కార్యక్రమంలో ఎసిసిసిఏ భారత్ అధ్యక్షుడు ప్రభాన్షు మిత్తల్, భారత ప్రాదేశిక సంచాలకుడు మొహమ్మద్ సాజిద్ ఖాన్, విద్యా భాగస్వామ్య ప్రతినిధులు రాజీవ్ పరక్కల్, అల్థియా పాల్గొన్నారు. ఐసీఎఫ్ఏఐ తరపున రిజిస్ట్రార్ డాక్టర్ విజయలక్ష్మి ఒప్పందంపై సంతకం చేశారు. తాత్కాలిక కులపతి డాక్టర్ కోటిరెడ్డి నేతృత్వం వహించారు. విద్యా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ నేటి విద్యార్థులకు కేవలం పట్టాలు సరిపోవు. వృత్తి ప్రావీణ్యం, పరిశ్రమ అనుభవం కలగాల్సిన అవసరం ఉంది. అలాంటి సమగ్రమైన విద్యకే మా నిబద్ధత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేంగోపాల్, పద్మావతి, సంజయ్, సతీష్, శైలజన్, సిందుజా, శశికళ, సరవణన్, అశోక్ కుమార్, రాజ్యలక్ష్మి, భాస్కరరావు, మురళీధరన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఒప్పందంతో భవిష్యత్ తరాలకు గుణాత్మక విద్య, నైపుణ్య ప్రాధాన్యం, పరిశ్రమ సంబంధాలు పెంపొందించే దిశగా విశ్వవిద్యాలయం ముందడుగు వేసింది.

# సౌత్ క్యాంపస్ లో అంబులెన్స్, హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్

### విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన
### యూనివర్సిటీ రిజిస్ట్రార్ యాదగిరి కి వినతిపత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



సౌత్ క్యాంపస్ లో ఆత్మహత్య చేసుకుని మరణించిన విద్యార్థిని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని, ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని సౌత్ క్యాంపస్ లో అంబులెన్స్, హెల్త్ సెంటర్ ని ఏర్పాటు చేసి డాక్టర్లను అందుబాటులో ఉంచాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం యూనివర్శిటీ రిజిస్ట్రార్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో ఆదివారం ఆత్మహత్య చేసుకుని చనిపోయిన విద్యార్థినికి న్యాయం చేయాలని, సరైన సమయానికి యూనివర్సిటీలో అంబులెన్స్, డాక్టర్లు, హెల్త్ సెంటర్ అందుబాటులో లేకపోవడం వలన ఆమె ప్రాణాలు కోల్పోయిందని విద్యార్థి సంఘాలు సౌత్ క్యాంపస్‌లో ఆందోళన నిర్వహించారు. సౌత్ క్యాంపస్‌లో హెల్త్ సెంటర్ నిర్వహించక పోవడం, అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. వెంటనే హెల్త్ సెంటర్ ఏర్పాటు చేసి డాక్టర్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రహరి గోడ నిర్మించాలనిఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవీయం విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ కుమార్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సురేష్, బీవీఎం జిల్లా అధ్యక్షులు యశ్వంత్, కార్యదర్శి బుల్లెట్, నాయకులు, నవీన్, ప్రభాకర్, మణికంఠ, విద్యార్థులు పాల్గొన్నారు. శాంతి భద్రతలకు బిక్కనూర్ సీఐ, సంపత్ కుమార్,విఘాతం కలవకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా పోలీసులు స్పెషల్ కోర్సును క్యాంపస్ లో బిక్కనూర్ ఎస్సై,దోమకొండ ఎస్సై, బిబీ పెట్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోయాబీన్, పత్తి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి రాజలింగం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలో సోమవారం వ్యవసాయ అధికారి రాజలింగం ఏఈఓలతో కలిసి సోయాబీన్, పత్తి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పొలాల్లో ఉన్న తెగుళ్లు, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.అంతేకాకుండా, నేరల్, చేద్మల్ గ్రామాలలో ఉన్న ఎరువులు, పురుగుమందుల దుకాణాలను కూడా తనిఖీ చేసి, రైతులకు నాణ్యమైన ఎరువులు, మందులు మాత్రమే అందించాలని దుకాణదారులకు సూచించారు.

# ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

### అసంక్రమిక వ్యాధుల కార్యదర్శి డా. శిరీష పరిశీలన


టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూరు



బిక్కనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అసంక్రమిక వ్యాధుల ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శిరీష సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కేంద్రంలో మధుమేహం, రక్తపోటు వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఉపకేంద్రాల పరిధిలో ఉండే రోగుల వివరాలు, వారికి అందిస్తున్న మందుల లభ్యత, వాడకం వివ రాలు తెలుసుకున్నారు. 'క్యాన్సర్ రోగులకు అవసరమైన చికిత్స అందించాలి. పాలియేటివ్ కేర్ ప్రోగ్రామ్ కింద వృద్ధులకు ప్రతి గురువారం ప్రత్యేక పరీక్షలు నిర్వహించాలని ఆమె ఆదేశిం చారు. ఆన్‌లైన్ రిజిస్టర్లను పరిశీలించిన ఆమె, కొందరికి స్వయంగా ఫోన్ చేసి మందుల పంపిణీ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల అవసరమైన మేరకు ఇండెంట్ వేసి, మందులు సమకూర్చుకొని, ఏ ఒక్కరూ వంచితులు కాకుండా చూడాలని సూచించారు. ఎంఎల్హెచ్పీలు, ఏఎన్ఎంలు ప్రతి నెల మధుమేహం, రక్తపోటు వ్యాధిగ్రస్తులను గుర్తించి, అదుపులో లేని వారిని పిహెచ్సీకి పంపించి తగిన చికిత్స అందించాలని ఆమె అన్నారు. ఈ తనిఖీలో డాక్టర్ ఏమీమా, జిల్లా అసంక్రమిక వ్యాధుల కోఆర్డినేటర్ సిద్ధరామేశ్వర్, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నామకరణ మహోత్సవంలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం సిసిడి ఫంక్షన్ హాల్‌లో దంపతులు డా.దత్తురాజ్ డా.మేఘన దంపతుల కుమారుడు నామకరణ మహోత్సవం నకు సోమవారం హాజరై చిన్నారి ని ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , నాయకులు పోచారం సురేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# పలు శుభ కార్యాలలో పాల్గొన్న మాజీ ఎన్‌డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలపరిధిలోపలుశుభకార్యాలకు ప్రారంభోత్సవాలకు హాజరై వారికుటుంబసభ్యులకుశుభాకాంక్షలు తెలిపిన మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి వర్ని మండలం మల్లారం గ్రామంలో పోచారం భాస్కర్ రెడ్డి అభిమానిది లారిబాబుకి నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కొరకు భూమి పూజ చేసి బాబు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.వర్ని మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జై జగదంబా పేపర్ ప్లేట్స్ డిస్పోసెల్ దుకాణాన్ని ప్రారంభించి దుకాణం యజమాని వెంకటేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. వర్ని మండలం జకోరా వాస్తవ్యులు తడ్గురు దత్తునూతన గృహప్రవేశ మహోత్సవానికిహాజరై వారికుటుంబసభ్యులకుశుభాకాంక్షలు తెలిపారు.ఈశుభకార్యాలలో వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా , వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి గారి వెంట ఉన్నారు.

# భూమిని పరిశీలించిన ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థ సింహారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రంలో సోమవారం ఎల్లారెడ్డి ఆర్ డి ఓ పార్థ సింహ రెడ్డి పర్యటించడం జరిగిందని తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఉన్న పెట్రోల్ బంక్ భూమిని ఐకెపి ఏపిఎం ప్రసన్న కుమార్, సర్వేయర్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహ రెడ్డి కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

# గొప్ప మనసు చాటుకున్న మిత్రులు..




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలో స్నేహితుల బృందం తమ గొప్ప మనసును చాటుకుంది. పులిగుచ్చ తండా కు చెందిన వసంత్ నాయక్ కుమార్తె అనారోగ్యంతో హైదరాబాదులో నీ ఒక ప్రైవేటు ఆ సుపత్రిలో చికిత్స పొందుతుంది. మిత్రుడి ఆర్థిక పరిస్థితిని గమనించిన "గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్" యువకులు 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సురేష్ తార్య, అశోక్, దేవి సింగ్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం మంజీరా నదిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠినంగా వ్యవహ రించారు. పగలు, రాత్రి, వేళలో ఇసుక తరలిస్తున్న 13 ట్రాక్టర్లు, మూడు టిప్పర్లను కోటగిరి ఎస్సై సునీల్ స్వాధీనం చేసుకు న్నారు. అక్రమంగా ఇసుక తరలించిన వారిపై కేసులు నమోదు చేసి మైనింగ్ డిపార్ట్మెంట్, కోర్టుకు అప్పగిస్తామని ఆయన తెలియజేశారు.

# తల్లిదండ్రులు ఇద్దరూ మృతి.. అనాధలైన ఇద్దరు బాలికలు

### చదవాలని తపన.. దాతల కోసం ఎదురుచూపు

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట (పోతరాజు వెంకన్న)



తల్లిదండ్రులిద్దరూ మృతి చెందడంతో సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఇద్దరు బాలికలు అనాథలుగా మిగిలారు. విద్యాబుద్ధులు నేర్చుకుని ఎదగాలన్న తపన ఉన్నా దిక్కు కనిపించక ఇబ్బందులు పడుతున్నారు. దాతలు ఎవరైనా ముందుకొస్తే మేము చదువుకుంటాం అని కన్నీటి వెంటిలతో స్తున్నారు. వివరాల్లోకెళ్తే తుంగతుర్తి మండలంలోని కొత్త ఎస్సీ కాలనీకి చెందిన తడకమల్ల రాములమ్మ గత ఏడాది డిసెంబర్ 30న క్యాన్సర్ వ్యాధితో మృతిచెందింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కూతురు ఉమా ఇంటర్ పూర్తి చేసి, డిగ్రీకి అడుగుపెట్టే ముందు కుటుంబ బాధ్యతలతో చదువు మధ్యలోనే మానేసింది. చిన్న కూతురు శ్రీజ ప్రస్తుతం ఆరో తరగతి చదువుతోంది. తల్లి మృతి అనంతరం తండ్రి తడకమల్ల వెంకన్న తీవ్ర అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమయ్యాడు. కుటుంబ భారమంతా ఉమా భుజాలపై పడింది. కూలిపనులకు వెళ్తూ తండ్రిని, చెల్లిని పోషించే బాధ్యతను మోయాల్సి వచ్చింది. ఇక గత నెల 30న ఆమె తండ్రి వెంకన్న మరణించడంతో ఇద్దరూ పూర్తిగా అనాథలుగా మిగిలిపోయారు. లి"ఎవరైనా దాతలు మాకు అండగా నిలిస్తే, చదువు కొనసాగించాలనే ఆశ ఉంది"లి అని చిన్నారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమేనా, మంచి మనసున్నవారైనా మా గోడు విని ఆదుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యేను వేడుకుంటున్నారు. ఈ ఘటన స్థానిక గ్రామస్తుల కళ్లలో నమ్మలేని కన్నీటిని తెప్పించింది.

# బిజెపి ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ సంపర్క్ అభియాన్ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు నసురుల్లాబాద్ మండలంలో మైలారం , నేమల్లీ లో పోలింగ్ బూత్ సంపర్క్ అభ్యాన్ మహోత్సవం సోమవారం నాడు క నిర్వహించడం జరిగింది. పోలింగ్ బూత్ లు 137,138, 148,149బూత్ లాల్లో బూత్ కమిటీ సభ్యుల తో వారి పోలింగ్ బూతులలోని ప్రతి ఇంటికి వెళ్లి డోర్ స్టిక్కర్ ,పాంప్లెట్ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్ని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చందూరి హన్మాండ్లు, మోహన్ రెడ్డి, వడ్ల సతీష్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, గంగాధర్ గుప్తా,బూత్ అధ్యక్షులు పవన్,, లక్ష్మణ్, రామ్ గోపాల్ రెడ్డి బిజెపి మండల ఉపాధ్యక్షులు,శేఖర్,సాయిలు,కృష్ణ,రాజు, సాయి, తదిత ర కార్యకర్తలు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
05-08-2025
9

# దేశంలో వెనుకబడిన వర్గాల గొంతుక రాహుల్ గాంధీ

- రాహుల్ లేవనెత్తిన బీసీ నినాదం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తుంది
- మారుతున్న సమాజాన్ని దృష్టిలో ఉంచుకొని బిజెపి టీఆర్ఎస్ నాయకుల ధోరణి మారాలి
- సీఎం రేవంత్ రెడ్డి బీసీ కాకపోయినప్పటికీ 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేశారు
- గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్, ఏపీ రాష్ట్రాలలో ముస్లిం రిజర్వేషన్ ల అమలు, తెలంగాణలో మంత్రి కిషన్ రెడ్డికి నొంపేంటి?
- రాష్ట్ర అసెంబ్లీలో బిజెపి ఎమ్మెల్యేలు బిసి బిల్లుకు మద్దతు
- 10 శాతం ముస్లిం రిజర్వేషన్లను బూచిగా చూపిస్తు ఢిల్లీలో వ్యతిరేకిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- బీసీ బిల్లును వ్యతిరేకిస్తున్న కిషన్ రెడ్డికి దమ్ముంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ సికింద్రాబాద్ నుండి గెలిచి చూపించు?
- బిజెపి బిసి నాయకులైన రాజేందర్, అరవింద్, బండి సంజయ్ లతోపాటు బీసీ శాసనసభ్యులు బీసీ బిల్లు ఆమోదానికి కేంద్రాన్ని ఒప్పించండి
- రాష్ట్ర సీఎం నాయకత్వంలో జంతర్ మంతర్ లో 7 వరకు భారీ ధర్నా, రాష్ట్రపతిని కలిసే ప్రయత్నం
- తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి ఖాజా భాయి

భారత దేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల గొంతుక కాంగ్రెస్ అధినేత, పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈనెల ఐదు, ఆరు, ఏడు తేదీలలో నిర్వహించబడు బీసీ గర్జన కార్యక్రమలో పాల్గొనేందుకు చర్లపల్లి రైల్వే స్టేషన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక రైలు ఢిల్లీ వెళ్లేందుకు ఎఐసిసి కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరిలు ఆలేరు రైల్వేస్టేషన్లో దిగారు, వారికి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆలేరు నియోజకవర్గం స్థాయి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నుండి ట్రైన్లో సోమవారం బయలు దేరుతున్న కాంగ్రెస్ నాయకుల కు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ఆయన రైల్వేస్టేషన్లో జెండా ఊపి పంపించారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన తో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లతో కలిసి మాట్లాడారు. రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రప్రథంగా సమగ్ర కులగణన శాస్త్రీయంగా, లోతుగా సమగ్ర సర్వే చేపట్టి 56.7 శాతం బీసీలున్నారని నిరూపిస్తూ డాక్యుమెంట్ ను రూపొందించడం జరిగిందని మహేష్ కుమార్ గౌడ్ వివరించారు. తెలంగాణ తరహా ఉద్యమాన్ని నిర్వహించి రాహుల్ గాంధీ స్ఫూర్తితో 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేంద్రం మెడల్ వంచి సాధించు కుంటామని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణలో తమ ప్రభుత్వం బీసీ బిల్లు ఆమో దరసం జరిపిన చర్చలో పాల్గొన్న బిజెపి శాసనసభ్యులు,బి ఆర్ ఎస్ శాసన సభ్యులు, ఢిల్లీలో అడ్డుపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ముస్లిం రిజర్వేషన్లు కొనసాగుతున్నాయని, అది తెలంగాణలో ముస్లిం రిజర్వేషన్లను సాగుగా చూపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుపడటంలో అంతర్యాం ఏంటని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లుకు అడ్డుపడుతున్న బిజెపి నాయకులు మారుతున్న సమా జాన్ని దృష్టిలో ఉంచుకొని వారు మారాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ విప్పిన బీసీ నినాదం ప్రతి రాష్ట్రంలో ప్రకంపనలను సృష్టిస్తుందని, ఈ తరుణాన కేంద్రంలో మంత్రులుగా కొనసాగుతున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు అడ్డుపడడంలో అంతర్యం ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. కేవలం ముస్లిం రిజర్వేషన్లను తెరపైకి తెచ్చి తప్పించుకోవాలని చూస్తున్న మంత్రి కిషన్ రెడ్డి భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో సికింద్రాబాద్ నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఎదిరించి మరో మారు గెలిచి చూపించాలని ఆయన సవాలు విసిరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి కాకపోయినప్పటికీ రాహుల్ గాంధీ అడుగుజాడల్లో రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదింప చేసుకొని కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపించడం జరిగిందని, రాజకీయాలకతీత ంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ ల బిల్లు ఆమోదింప చేసుకునేందుకు కేంద్రాన్ని ఒప్పించాలని బొమ్మ మహేష్ గౌడ్ కోరారు.ముఖ్యమంత్రి నాయకత్వంలో ఢిల్లీలో జంతర్ మంతర్ రోడ్ లో 5న బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి కేంద్ర పై ఒత్తిడి,6 జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం,7న దేశ రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రం సమర్పణ వాటి కార్యక్రమాలలో పాల్గొనేందుకు రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, లయ జిల్లాల నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన నున్నారని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రులతో పాటు ఆలేరు నియోజకవర్గం నా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో భువనగిరి శివారులోని ఒక ప్రైవేటు హోటల్లో ఆయనకు భువనగిరి నేతలు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి, సేవాదళ్ నాయకులు ఆయనకు స్వాగతం పలికారు,



## అంతర్గత ఆడిట్‌తోనే సమైక్య సంఘాల్లో పారదర్శకత

- ఆడిట్ తో అవకతవకలకు చెక్ పెట్టవచ్చు
- వర్ధన్నపేట ఏపిఎం రాచకొండ రమణాచారి



వర్ధన్నపేట,ఆగస్టు4,టైమ్స్ఆఫ్ వార్త:

గ్రామ, మండల సమైక్య సంఘాల్లో జరిగే లావాదేవీల్లో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అంతర్గత ఆడిట్ తో చెక్ పెట్టవచ్చునని వర్ధన్నపేట నూతన ఏపిఎం రాచకొండ రమణాచారి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో గ్రామైక్య సంఘాల వివోఏలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయుటకు వివోఏలు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సెర్ప్ సీబీఓ ఆడిటర్ వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివో అంతర్గత ఆడిట్ లను సీసీ లతో కలిసి ఏపీఎం రమణాచారి పరిశీలించారు. ఈ సమీక్షా సమావేశంలో మండల సమైక్య అధ్యక్ష, కార్యదర్శులు, సీసీలు గోలి కొమరయ్య, స్వామి, రమేష్, అనిల్, ఆడిటర్ వెంకట్ మండలంలోని వివిధ గ్రామాల వివోఏలు పద్మ, జ్యోతి, కవిత, సరిత, శోభ, హైమ, దయాకర్, సుమన్, స్రవంతి, కవిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని సిసిసి నస్పూర్ లో గల సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాలలో 2025- 26 విద్యా సంవత్సరానికి గాను సింగరేణి కోటలో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేయడం కొరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ సోమవారం ప్రకటనలో తెలిపారు. సింగరేణి కోటాలో 66 మిగిలి ఉండగా సివిల్ లో 27, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ లో 6, మెకానికల్ లో 23, మైనింగ్ లో 10 సీట్లు కలవని, వీటిని భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను కన్వీనర్ కోటాలో మిగిలి ఉన్న సీట్లకు ఆగస్టు 7న కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర కళాశాలలో సీటు పొందిన విద్యార్థులు సీటు రద్దు చేసుకుని రావాలని, లేనిపక్షంలో సీటు కేటాయించబడదన్నారు. రిజిస్ట్రేషన్ వివరాల కొరకు www.scp.scpolytechic.com లో సందర్శించాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్లకు పాలిసెట్-2025లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులతో సీట్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్లు 9010222161, 8332974597, 8790112515 లో సంప్రదించాలని సూచించారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో

## దోనూర్ జయపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపురం (గజం శ్రవణ్ నేత)



సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దోనూర్ జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి జయపాల్ రెడ్డికి శాలువ కప్పి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పార్టీకి సేవలందించిన జయపాల్ రెడ్డికి మరెన్నో జన్మదినాలు ఆనందంగా జరగాలి అని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ, వీరమల్ల వెంకటేష్ గౌడ్, ఈసం స్వామి, శేఖర్ రెడ్డి, రెడ్యా నాయక్, మెరుగు గిరి తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జయపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కేబిహెచ్‌బిలో డివిజన్‌లో కాంగ్రెస్ నాయకుడు ఎల్ రాజా నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, ఇంచార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, గంధం రాజు, కొప్పి శెట్టి దినేష్, రమేష్ శివా చౌదరి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో నగరం.. ట్రాఫిక్‌లో జనం

వాహనాలు గంటకు కిలోమీటరుగా కదిలాయి. కేబుల్ బ్రిడ్జీ నుండి మాదాపూర్ ఐకియా వరకు, కొత్తగూడ నుండి ఏఎంబి మాల్ వరకు సుమారు 4 కి.మీ.ల మేర నిలిచిపోయాయి. సుమారు రాత్రి 6 గం.ల ప్రాంతంలో వర్షం తగ్గడం, అప్పుడే ఆఫీస్‌ల సమయం ముగియడంతో ఉద్యోగులు ఒక్కసారిగా తమ వాహనాలతో రోడ్లమీదికి చేరారు. దీంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. నిమిషానికో మీటర్‌గా వాహనాలు కదలుతుండటంతో వాహనదారులు విసిగిపోయారు. షేక్‌పేట్, మాదాపూర్ కియా, గచ్చిబౌలి, కొండాపూర్, హైటెక్‌సిటీ, మెహిదీపట్నం, ఖైరతాబాద్, పంజాగుట్ట, ట్యాంక్‌బండ్, తెలుగుతల్లి ఫ్లైఓవర్, లకిడీకాపూల్ ప్రాంతాల్లో వాహనాలు చాలా నెమ్మదిగా కదిలాయి.

## వరద నీటి ప్రాంతాలలో పర్యటించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ఏడ తెరపి లేకుండా కురిసిన భారీ వర్షానికి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలో వరదనీరు రోడ్డు మీద ప్రవహించడంతో వాహనదారులకు ఇబ్బంది అవుతుందన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్, హుటాహుటిన అక్కడకు చేరుకుని జి.ఎచ్.ఎం.సి, మన్సూన్ సిబ్బందికి సమాచారం అందించి వెంటనే వరదనీటిని క్లియర్ చేసి ట్రాఫిక్ నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్, మాట్లాడుతూ ప్రదానరహదారి కావడంతో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయడం జరుగుతుందని అన్నారు. అకాల వర్షాలతోఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , జీహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు.

## తల్లిపాలు పిల్లలకు శ్రేయస్కరం

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం

తల్లిపాల వారోత్సవాలు పోషకాహార దినోత్సవం , అన్నప్రాసన కార్యక్రమాన్ని డా. శ్రవణ్ కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ.తల్లి పాలు త్రాగడం వల్లన శిశువుల ఎదుగుదల బాగుంటుందని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా బరువు తక్కువగా పుట్టిన శిశువులకు తల్లి పాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు . ఆగస్టు నెలలో తల్లి పాల వారోత్సవాలు, ఆగస్టు 1 నుండి 7 వరకు జరుపుకుంటారని ప్రపంచ తల్లిపాల వారంగా కూడా పిలుస్తారన్నారు . పోషక విలువలు, శిశువులకు తల్లి పాలు అందించడంవల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వడ్లకొండ మంజుల, మే డే సుశీల, ఆశాలు నాగమ్మ , హేమలత తదితరులు పాల్గొన్నారు.



## చెరువులో చేపల వేటకు వెళ్ళి ఒకరి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామానికి చెందిన సిరిగంధపు శ్రీనివాస్ (36) అనే వ్యక్తి చేపల వేటకెళ్లి పెద్ద చెరువులో మునిగి మృతి చెందాడు. ఈ ఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకోగా, మృతదేహం సోమవారం లభ్యమైంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పోచారం గ్రామానికి చెందిన సిరిగంధపు శ్రీనివాస్ (36),ఆదివారం పోచారం పెద్ద చెరువులో చేపలు పట్టడానికి వెళ్తున్నానని తన తండ్రికి చెప్పి వెళ్లాడు. అయితే, రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి చెరువులో గాలించగా, శ్రీనివాస్ మృతదేహం లభ్యమైంది. శ్రీనివాస్ చేపల వల అతని కాళ్లకు చుట్టుకోవడంతో ఈత రాక నీటిలో మునిగి మరణించి ఉంటాడని భావిస్తున్నారు. మృతుని తండ్రి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముత్యాల రమ తెలిపారు.పోచారం గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ డే

తహసిల్దార్ హరి కిషోర్ శర్మ



టైమ్స్ ఆఫ్ వార్త,నాగారం

ప్రజా సమస్య ల పరిష్కారానికి గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ హరి కిషోర్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించే గ్రీవెన్స్ డే ను ప్రజలకు అందుబాటులోకి ఉండే విధంగా మండల కేంద్రం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి 1.00 వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారు అని అన్నారు.సమస్య ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ మారయ్య ఏ ఓ కృష్ణ కాంత ఎం ఈ ఓ ప్రభాకర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ ఈ చందన ఇరిగేషన్ ఏ ఈ ఈ హరిక నవీన్ ఐకేపీ సి సి జి.గిరి తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999